Tel Tel - 20684

మన

ప్రజా అక్షరం

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...

TELUGU DAILY NEWS PAPER

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 245

సోమవారం నవంబర్ 16 2026 - పేజీలు - 8

PUBLISHED FROM HYDERABAD RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, VIJAYAVADA, VISHAKAPATNAM, TIRUPATHI



'ఈ కరవులో తెలంగాణకు ఆర్థిక సాయం అందించండి'

- ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రిక్వెస్ట్!
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026కు రావాల్సిందిగా ప్రధాని నరేంద్ర మోదీని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.
- పలు సాగునీటి ప్రాజెక్టులపై వినతి పత్రం



హైదరాబాద్ :తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు, ఖేలో ఇండియా పోటీల ప్రారంభానికి రావాలని ప్రధాని నరేంద్ర మోదీని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, వాకిటి శ్రీహరిలు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానిని మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో వల్ల తెలంగాణలో ఏర్పడిన కరవు పరిస్థితులు, దీనికి సంబంధించిన ఆర్థిక నిధుల విషయాన్ని సీఎం ప్రధానికి వివరించారు. రూ.30 వేల కోట్ల సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి మోదీని కోరినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా తెలంగాణలో ఎల్‌నినో కరవు పరిస్థితులను ప్రధానికి వివరించి, ఆర్థిక సాయం కోరినట్లు సమాచారం. ఆర్థిక సాయంతో పాటు 1500 మెగా వాట్ల విద్యుత్, వ్యవసాయానికి సరిపడా ఎరువులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. వీబీజీ రాంజీ పథకం కింద అదనంగా 50 పని రోజులు కల్పించాలని, ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితిని 3 నుంచి 3.5 శాతానికి

మిగతా 2లో...

కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసే అవకాశం లేదు

- ఎల్‌నినో ప్రపంచానికి విపత్తులా మారింది..
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబరు 15 : కాళేశ్వరం ప్రాజెక్టులో గేట్లు మూసి నీటిని నిల్వ చేసే అవకాశం లేదని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సమ్మక్క సాగర్ బ్యారేజ్ వద్ద మాత్రమే నీటి నిల్వకు అవకాశం ఉందని తెలిపారు. (ఆదివారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గోదావరి నీటి నిల్వ పనులను మంత్రి పరిశీలించారు. అలాగే, దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో పర్యటించారు. తన జన్మదినం సందర్భంగా పూసుకుంట గిరిజనులతో సమావేశమయ్యారు. గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకొని అర్హులైన గిరిజనులకు పెన్షన్లు,

మిగతా 2లో...

అలా చేస్తే అధికారంలోకి రారు.. రాహుల్‌కు అమిత్ షా చురక



న్యూ ఢిల్లీ :కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి విమర్శలు గుప్పించారు. తరచూ విదేశీ పర్యటనలకు వెళ్లే రాహుల్ గాంధీ అంతర్జాతీయ వేదికలపై భారత్ పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేసి అధికారంలోకి రాలేరని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వస్తుంటే రాహుల్ గాంధీ మాత్రం విమర్శించే ప్రయత్నం చేస్తుంటారని విమర్శించారు.

మిగతా 2లో...

మావోయిస్టుల హింసాకాండతో ఆదివాసీలు నష్టపోయారు

- దేశం సాధించిన విజయాల్లో నక్సలిజం-మావోయిజం నుంచి విముక్తి పొందడం కూడా ఒకటని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.



న్యూ ఢిల్లీ :మావోయిస్టుల హింసాకాండ వల్ల ఆదివాసీలు నష్టపోయారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా వారిని గాలికొదిలేశాయని ఆరోపించారు. నక్సలైట్లు గిరిజ నుల ఓటు హక్కును సైతం కాలరాసినా నాటి పాలకులు చోద్యం చూస్తూ ఉండిపోయారని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా మహారాష్ట్ర గడ్చిరోలిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. 3వేల కోట్ల రూపాయల విలువైన 246 అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. దశాబ్దాలుగా కనీస వసతులకు నోచుకోని గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మోదీ తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రగతి కోసం లక్ష కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు

మిగతా 2లో...

సాంకేతిక ఆవిష్కరణల్లో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

- 'పరికరాలను విడదీయకుండా వాటి లోపాలను గుర్తించాలి'
- 'నాన్యత అనేది జాతీయ భద్రతతో ముడిపడిన అంశం'
- 'భద్రతా అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలి'
- నాన్-డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్ రంగం



న్యూ ఢిల్లీ :
అధునాతన సాంకేతికతను వినియోగించుకునే దేశంగా కాకుండా కీలక రంగాల్లో నూతన ఆవిష్కరణలు చేస్తూ ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదగాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం పిలుపునిచ్చారు. దేశ భద్రతా సన్నద్ధత, ఆత్మనిర్భరత (స్వయం సమృద్ధి) కోసం దేశంలోని 'నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్' (చీణు) వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరముందని ఆయన నొక్కి చెప్పారు. నాన్-డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్, ఎనేబ్లింగ్ టెక్నాలజీస్‌పై జరిగిన 36వ వార్షిక సదస్సు, ఏరోస్పేస్‌లో నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్‌పై జరిగిన 15వ అంతర్జాతీయ సింపోజియంను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు.

మిగతా 2లో...

భార్యాభర్తల సంభాషణలు వినడమూ డిగ్నిటీయా



హైదరాబాద్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.. బీఆర్ఎస్ నేతలపై తీవ్రంగా విమర్శలు చేశారు. దోచుకోవడమే డిగ్నిటీ ఆఫ్ ఆఫీసా అని ఆయన ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. 'భార్యాభర్తల బెడ్రూం సంభాషణలను వినడం కూడా డిగ్నిటీ ఆఫ్ ఆఫీసా? ఇంటర్ విద్యార్థులు, ఉద్యోగులను ఇబ్బంది పెట్టి ఆత్మహత్యలకు పురిగొల్పేలా చేయడమేంది? సర్పంచులు, కాంట్రాక్టర్లకు బిల్లులివ్వకుండా ఆత్మహత్యల పాల్జేయడమే డిగ్నిటీ ఆఫ్ ఆఫీసా? రాష్ట్ర ప్రజలకు డిగ్నిటీ ఆఫ్ ఆఫీస్ అంటే ఏమిటో తెలుసు. అందుకే బీఆర్ఎస్‌ను ఫాంహౌజ్ కే పరిమితం చేశారు' అని సంజయ్ వ్యాఖ్యానించారు.గురువు కాళ్లు గుంజేవాళ్లం కాదు..తాను బరాబర్ తన గురువుల కాళ్లు మొక్కుతానని బండి సంజయ్ తెలిపారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ లెక్క మంది కొంపలు ముంచే విలువలు

మిగతా 2లో...

అధికారంలో ఉన్నప్పుడు పేదవారిని పట్టించుకోని దొరల ప్రభుత్వం



ఖమ్మం జిల్లా, నవంబర్ 15: జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజా పాలనలో నాలుగున్నర లక్షల మందికి నూతన పెన్షన్లను అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు.'రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల మందికి కొత్త పెన్షన్లు ఇస్తున్నాం. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో రేషన్ కార్డులను ఇవ్వకపోతే.. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చాం. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా సన్న బియ్యం ఇస్తున్నాం. డ్వాక్రా మహిళలకు 73 వేల కోట్ల రూపాయల రుణాలను సున్నా వడ్డీకి ఇచ్చాం. పేదవారికి ఇళ్ళు ఇవ్వాలనే బుద్ధి గత పాలకులకు లేదు. మా ప్రభుత్వం ఎనిమిది లక్షల ఇందిరమ్మ ఇళ్లను

మిగతా 2లో...

రాహుల్ గాంధీకి సీఎం బాడీగార్డ్‌లా వ్యవహరిస్తున్నారు

- కాంగ్రెస్ బీజేపీ నేతల తీరుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రాహుల్ బైక్ వెనుక మంత్రులు పరిగెత్తడంపై ఆగ్రహం
- తెలంగాణ పునాది ఆత్మగౌరవమన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- ప్రభుత్వ కార్యక్రమాల్లో రాహుల్ ప్రొటోకాల్‌పై బీఆర్ఎస్ ప్రశ్నలు



హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్రం ఆత్మగౌరవం అనే ప్రాతిపదికన ఏర్పాటయిందని, అయితే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ విషయాన్ని ఎప్పటికీ అర్థం చేసుకోలేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్న కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రుల తీరుపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తీవ్రంగా స్పందించారు. తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలకు పదవుల తాలూకు హుందాతనం, గౌరవం తెలియకుండా పోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. గాంధీ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక బాడీగార్డులా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సైతం రాహుల్ గాంధీ నడుపుతున్న బైక్ వెనుక నౌకర్ల మాదిరిగా పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ నిర్వహించిన బైక్ ర్యాలీ దృశ్యాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఇదే సమయంలో బీజేపీ రాష్ట్ర

మిగతా 2లో...

ఒకేసారి రెండు తుపాన్లతో ఏపీకి భారీ నష్టం

అమరావతి, నవంబర్15:
ఓ వైపు ఎల్‌నినో.. మరోవైపు ఒకే సారి రెండు తుపాన్లు రావడం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ నష్టం కలిగిందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తుపాను గమనాన్ని ముందే అంచనా వేసి ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆదివారం రాజధాని అమరావతిలో మురసు తుపాను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందంతో ఆయన వర్చువల్ సమావేశమయ్యారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం తుపాను నష్టంపై



కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో...

తెలంగాణలో పింఛన్లు రూ.4 వేలకు పెంపు..!



హైదరాబాద్:తెలంగాణలో చేయూత పథకం ద్వారా లక్షలాది మంది సామాజిక పింఛన్లను పొందుతున్నారు. వృద్దులు, దిగ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర కేటగిరీల్లో లక్షలాది మంది ప్రతీ నెలా పింఛన్లు పొందుతున్నారు. ఇటీవల కొత్త పింఛన్లకు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. ప్రస్తుతం కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి కూడా నగదు అందిస్తున్నారు. అయితే తమ పార్టీ అధికారంలోకి వస్తే పింఛన్లను రూ.4 వేలకు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల్లో హమీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీని మేనిఫెస్టోలో కూడా

మిగతా 2లో...

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

(మొదటి పేజీ తరువాయి)

‘ఈ కరవులో

పెంచాలని కేంద్రాన్ని కోరినట్లు సమాచారం.సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కూడా జోక్యం చేసుకొని తెలంగాణకు ప్రయోజనం కల్పించాలని ప్రధాని మోదీని సీఎం కోరినట్లు సమాచారం. తుమ్మిడిహెట్టి, సమ్మక్క-సారక్క బ్యారేజీలు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలు, ఇందిరమ్మ ఇళ్లకు నిధుల కేటాయింపు, మెట్రో రైలుకు రుణం వంటి అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం మంత్రులు ఉత్తమ్? కుమార్? రెడ్డి, వాకిటి శ్రీహరిలతో కలిసి పలువురు కేంద్రమంత్రులనూ కలిశారు. కేంద్ర కార్మిక, క్రీడా శాఖల మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సీఎం రేవంత్ రెడ్డి భేటి అయ్యారు. డిసెంబర్?లో జరగనున్న ఖేలో ఇండియా యూత్? గేమ్స్? నిర్వహణ గురించి చర్చించినట్లు తెలుస్తోంది.

కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వ

రేషన్ కార్డులు, జాబ్ కార్డులు, పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు.ఎల్‌నినో ప్రపంచానికి విపత్తులా మారిందని మంత్రి తుమ్మల తెలిపారు. ఎల్‌నినో ప్రత్యేక పరిస్థితుల్లో తాగునీటికి ఎద్దడి లేకుండా నీటిని నిల్వ చేస్తున్నామని వెల్లడించారు. గతంలో మాదిరిగా గోదావరిలో నీటి ప్రవాహం లేదని చెప్పుకొచ్చారు. తాగునీటి గండం లేకుండా నీటిని నిల్వ చేస్తున్నామని వివరించారు. సీతమ్మ సాగర్ పూర్తి అయితే 36 టీఎంసీల నీటిని నిల్వ చేయొచ్చని అన్నారు. 350 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చని తెలిపారు.సీతమ్మ సాగర్ నిర్మాణం పూర్తి అవకపోవడంతో ఆనకట్ట ఎత్తు పెంచుతామని మంత్రి తుమ్మల అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరా ఇబ్బంది లేకుండా నీటిని నిల్వ చేస్తున్నట్లు తెలిపారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని.. ఇప్పటికే మూడు లేయర్లు ఇసుక బస్తాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరో రెండు, మూడు లేయర్లు ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని, ఒక టీఎంసీ మేర నీటిని నిల్వ చేయొచ్చని అన్నారు. గోదావరి నీటి నిల్వ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

అలా చేస్తే అధికారంలోకి

ఇది ఎన్నటికీ ఆయనకు ఉపయోగకరం కాదని చెప్పారు.‘మీరు అధికారంలోకి రావాలనుకుంటే ముందుగా విదేశీ పర్యటనలను కట్టిపెట్టాలి. గ్రామాల్లో పర్యటించాలి. అప్పుడైతే ఏదో ఒక రోజు పరిస్థితులు అనుకూలంగా మారతాయి. కానీ మీరు నా మాట వినరని తెలుసు. కాబట్టి నేను కాంగ్రెస్ కార్యకర్తలకు చెప్పేదేంటంటే రాహుల్ గాంధీని మీరు ఇదే తీరులో కొనసాగనిస్తే మరో 30 ఏళ్ల వరకూ మీకు అవకాశం ఉండదు’ అని అన్నారు. పుణెలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్ కార్యక్రమంలో ఇటలీ రాజకీయ నాయకుడు వోట్ చోరీ ప్రస్తావన తేవడాన్ని హోం మంత్రి అమిత్ షా ఆక్షేపించారు. వరుసగా మూడు ఎన్నికల్లో ఓటమి చవి చూసిన కాంగ్రెస్ ఈ విధంగా తన ఓటమి వెళ్లగక్కుతోందని అన్నారు. అందుకే దేశంలోని లెఫ్టిస్టు వాదులతో పాటు విదేశీ వామపక్షవాదులను కూడా కాంగ్రెస్ ఆహ్వానించిందని చెప్పారు. కార్యక్రమానికి భారత్ సమ్మిట్ అని పేరు ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ మాత్రం అంతర్జాతీయ వేదికల్లో జాతి వ్యతిరేక అభిప్రాయాలను వెల్లడిస్తుంటారని విమర్శించారు.‘మీకు పదేళ్ల అధికారం దక్కింది. కానీ 12 లక్షల కోట్ల రూపాయల స్కామ్‌లు, అవినీతికి పాల్పడ్డారు. అందుకే ప్రజలు ప్రజలు మిమ్మల్ని అధికార పీఠం నుంచి చేయిపట్టి లాగేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్లుగా అధికారంలో ఉన్నా ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదు’ అని మంత్రి అమిత్ షా చెప్పారు.

సాంకేతిక ఆవిష్కరణల్లో భారత్

“ఆధునిక తనిఖీ సాంకేతికతలలో దేశీయ సామర్థ్యాలను పెంపొందించడం ఎంతో అవసరం. ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలను ప్రోత్సహించడం, వ్యూహాత్మక రంగాల్లో పరీక్ష ఫలితాల కచ్చితత్వం, విశ్వసనీయత, సమగ్రతను కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇందుకోసం ప్రత్యేక సెన్సార్లు, మూల్యాంకన పరికరాలు, సంబంధిత సాఫ్ట్‌వేర్‌లలో మన స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవాలి. అలాగే, రక్షణ రంగాల్లో దేశీయ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం చాలా అవసరం.”శస్త్రచికిత్స అవసరం లేకుండా మానవ శరీరంలోని సమస్యలను అల్ట్రాసౌండ్, ఎక్స్‌రేలు ఎలా గుర్తిస్తాయో, పరికరాలను విడదీయకుండా వాటి అంతర్గత లోపాలను గుర్తించేందుకు చీఁ సాంకేతికత ఉపయోగపడుతుందని రాజ్?నాథ్? పేర్కొన్నారు. భారత రక్షణ వ్యవస్థలను ఆధునీకరిస్తున్న తరుణంలో ప్రతి విడిభాగం నాణ్యతతో ఉండాలని నొక్కి చెప్పారు. బయటకు కనిపించని లోపాల వల్ల పరికరాల జీవితకాలం తగ్గడమే కాకుండా, కీలక సమయాల్లో ఆపరేషన్ల విజయానికి ముప్పు వాటిల్లవచ్చని హెచ్చరించారు.ఒక దేశ పురోగతి కేవలం అది అభివృద్ధి చేసే సాంకేతికతలపైనే కాకుండా, అది నిర్మించే వ్యవస్థల నాణ్యత, విశ్వసనీయత, భద్రతపై కూడా ఆధారపడి ఉంటుందని రాజ్?నాథ్? సింగ్ నొక్కి చెప్పారు. భారత రక్షణ వ్యవస్థలు మరింత అధునాతనంగా మారుతున్నందున, తయారీలో ప్రతి దశలోనూ అత్యున్నత నాణ్యత, విశ్వసనీయత ప్రమాణాలను అందుకోవాలని అన్నారు. క్షిపణులు, యుద్ధ విమానాలు, నౌకలు, అంతరిక్ష నౌకల తయారీలో నాణ్యత కేవలం నిబంధన మాత్రమే కాదని, అది జాతీయ భద్రతతో ముడిపడిన అంశమని ఆయన స్పష్టం చేశారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడం కేవలం ఆర్థిక లక్ష్యం కాదని, అదొక వ్యూహాత్మక అవసరమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు తయారీదారులు, స్టార్టప్‌లు, మీవీజులు ఇందులో కీలక పాత్ర పోషించాలని సూచించారు.వేగంగా మారుతున్న భౌగోళిక వాతావరణానికి అనుగుణంగా అడుగులు వేయాల్సిన అవసరముందని రక్షణమంత్రి సూచించారు. ఇందుకోసం స్వదేశీ ఆయుధాలు, ప్లాట్‌ఫారమ్‌లు, సహాయక వ్యవస్థలు అన్ని వేళలా అత్యున్నత స్థాయి విశ్వసనీయతను, పనితీరును అందించాలని అన్నారు. ఎన్‌డిటి రంగానికి చెందిన నిపుణులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, మారుతున్న భద్రతా అవసరాలకు అనుగుణంగా తమ సామర్థ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని, ఆవిష్కరణల స్ఫూర్తిని సజీవంగా ఉంచాలని ఆయన కోరారు.మరోవైపు, నాన్-డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులపై రాజ్?నాథ్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, అధునాతన సెన్సార్లు, డిజిటల్ ట్విన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటివి తనిఖీ, నిర్మాణ ఆరోగ్య పర్యవేక్షణ అవకాశాలను గణనీయంగా విస్తరిస్తున్నాయని నొక్కిచెప్పారు. ఈ సాంకేతికతలు, తనిఖీల వేగాన్ని, స్థిరత్వాన్ని మెరుగుపరుస్తాయని, సంక్లిష్టమైన డేటా విశ్లేషణను సులభతరం చేస్తాయని, సంప్రదాయ పద్ధతుల ద్వారా సులభంగా గుర్తించలేని నమూనాలను గుర్తిస్తాయని చెప్పారు. తనిఖీ ప్రక్రియలను మరింత కచ్చితమైనవిగా, సమర్థవంతమైనవిగా మార్చడానికి, ఇప్పటికే ఉన్న తనిఖీ పద్ధతులను అధునాతన డిజిటల్ సాంకేతికతలతో తెలివిగా అనుసంధానించడంలోనే భవిష్యత్తు ఉందని ఉద్ఘాటించారు.

రాహుల్ గాంధీకి సీఎం

నాయకత్వాన్ని కూడా కేటీఆర్ తప్పుపట్టారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గతంలో అమిత్ షా కాళ్లకు మొక్కడం, ఆయన చెప్పులు మోయడం వంటి చర్యలను గుర్తుచేస్తూ, ఇది అత్యంత సిగ్గుచేటైన, అనుచితమైన ప్రవర్తన అని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఈ రెండు జాతీయ పార్టీలు ఏనాడూ గౌరవించలేవని ఆయన స్పష్టం చేశారు.కాగా, రాహుల్ గాంధీ బైక్ వెనుక తాను పరిగెత్తడంపై టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టత ఇచ్చారు. తాను కూడా బైక్‌పైనే వెళుతున్న క్రమంలో వాహనం స్కిడ్ అయ్యిందని, రాహుల్ గాంధీ తనను గమనించి పక్కకు పిలిచారని తెలిపారు. తాను శారీరకంగా ఫిట్‌గా ఉన్నందునే పక్కనే పరిగెత్తుకుంటూ వెళ్లానని, రాహుల్ గాంధీ వెంట అలా పరిగెత్తడం తన అదృష్టంగా భావిస్తున్నానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.మరోవైపు, అధికారిక ప్రభుత్వ కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ పాల్గొనడంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని నీతులు చెబితే సరిపోదని, ముందుగా రాజ్యాంగ విలువలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికింది. ఏ హోదాలో, ఏ ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రారంభిస్తున్నారని ప్రశ్నించింది. రాహుల్ గాంధీ శనివారం గిగ్ వర్కర్ల సంక్షేమ ప్యాకేజీని ప్రకటించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ‘భారత్ సమ్మిట్’ ముగింపు సభలో ప్రసంగించిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఈ ప్రశ్నలను సంధించింది.

ఒకేసారి రెండు తుపాన్లతో

తుపాను తదనంతరం యుద్ధ వేగంతో సహాయక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. రహదారులు, విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ వంటివి 24 గంటల్లోనే పునరుద్ధరించగలిగామని అన్నారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు వివరించారు. పంట నష్టపోయిన రైతులకు బీమా సాయం త్వరగా అందేలా పని చేస్తున్నామని పేర్కొన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అదనపు రేషన్ కూడా అందించామని గుర్తు చేశారు. కోస్తాంధ్ర ప్రాంతం తరచూ తుపాన్లు ఎదుర్కొంటూనే ఉందని తెలిపారు. తుపాను నష్టాన్ని తగ్గించేలా శాశ్వత పరిష్కారంగా మౌలిక వసతులు మరింత దృఢంగా నిర్మించాలని.. దీనికి కేంద్ర సాయం కావాలని ఆ బృందాన్ని సీఎం చంద్రబాబు కోరారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని 10 రోజుల్లో తుపాను నష్టంపై కేంద్రానికి నివేదిక సమర్పించాలని ఆయా బృందాలకు విజ్ఞప్తి చేశారు. తక్షణమే తుపాను సాయాన్ని అందించాలని ఈ సందర్భంగా కేంద్రానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. మురసు తుపాను నష్టంపై అంచనా వేయడానికి కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలో ఏడుగురు సభ్యుల బృందం ఏపీకి వచ్చిన సంగతి తెలిసిందే. వారు రెండు బృందాలుగా విడిపోయి.. బాపట్ల, పల్నాడు, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల్లో పర్యటించాయి. క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలు, రహదారులు, ఇళ్లు పరిశీలించాయి. బాపట్ల, జమ్మలపాలెం, చీరాల, చిన్నగంజాం, పర్చూరు, నిడమర్రు, ఉంగుటూరు, చిలకలూరిపేట, గొరిపట్నం సహా దాదాపు 60 ప్రాంతాల్లో ఈ బృందాలు పర్యటించాయి. భీమడోలు మండలం సూరప్పగూడెంలో పంట నష్టంపై నేరుగా రైతులతో ఈ బృందం సభ్యులు మాట్లాడారు. రావులపర్రులో డ్రెయినేజీ, వరి పంటలను పరిశీలించారు. కునకలమర్రులో కొమ్ము కాలవ, రహదారులు, సాగునీటి వ్యవస్థను పరిశీలించారు. చీరాలలో మత్స్యకారుల పడవలకు జరిగిన నష్టంపై ఆరా తీశారు. బొప్పూడిలో పక్కా ఇళ్లు, ఉద్యాన పంటలు, వ్యవసాయం, బాతుల పెంపకందారులకు జరిగిన నష్టం గురించి వివరాలను స్వయంగా ఆయా బృందాలు అడిగి తెలుసుకున్నాయి. యర్లపాడు – తుర్లపాడు మధ్య జలాది మీదుగా ఉన్న ఆర్ అండ్ బీ రహదారులను పరిశీలించాయి. ఈ పర్యటనలో భాగంగా ఆయా బృందాలు పరిశీలించిన వివిధ అంశాలను ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబుకు ఈ రోజు వివరించాయి.

తెలంగాణలో పింఛన్లు

పొందుపర్చారు. అధికారంలోకి వచ్చి చాలా రోజులైన ఇంకా ప్రభుత్వం పించన్లను పెంచలేదు. దీంతో పించన్లు ఎప్పుడు పెంచుతారోనని లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నల్గొండలోని ఏచూరి గార్డెన్స్‌లో నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతర ఆయన ఓ కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, గతంలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తామంటూ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా గత ఎన్నికల హామీలలో ఒకటైన పెన్షన్ల పెంపుపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుతం రూ. 2 వేలు ఉన్న పెన్షన్‌ను త్వరలోనే రూ. 4 వేలకు పెంచే కార్యక్రమాన్ని చేపడతామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ విషయంలో మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి ఆశయాలను తమ ప్రభుత్వం పాటిస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ.. పించన్ల పెంపుతో పాటు కొత్త పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియను కూడా వేగవంతం చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు లక్షల కోట్లు అప్పులు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే 95 వేల కోట్ల రూపాయలు నిధులను అసలు కింద కట్టిందని మంత్రి వివరించారు. ఈ ఆర్థిక భారాల మధ్య కూడా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, దీనికి రూ. 13 వేల కోట్ల రూపాయలు చెల్లించి ఆర్టీసీని లాభాల బాటలో నడిపిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు టికెట్ లేకుండా మూడేళ్లుగా ప్రయాణిస్తున్నారన్నారు. పేదల ఆకలి తీర్చడానికి మార్కెట్లో కిలో రూ. 77 విలువ చేసే సన్నబియ్యాన్ని ఉచితంగా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. దీనితో పేదవాడు కూడా రెండు పూటలా కడుపు నిండా అన్నం తిని పడుకుంటున్నాడని అన్నారు.గతంలో ఇచ్చిన బియ్యం పశువుల దాణాకు సరిపోయేదని, ఇప్పుడు తాము నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని కూడా తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్లు అందిస్తామని, ఎవరూ ఊహించని విధంగా రూ.5 లక్షల అధిక సాయం ఇళ్లను నిర్మించేందుకు అందిస్తున్నామని చెప్పారు.

భార్యాభర్తల సంభాషణలు

మాకు మా గురువులు నేర్పలేదు. మీ లాగా చెప్పులు ఎత్తుకుపోయేవాడిని కాదు. గురువు కాళ్లను గుంజేవాళ్లం కాదు. మావి సంస్కారం, విలువలతో కూడిన రాజకీయాలు’ అని సంజయ్ పేర్కొన్నారు.

రాహుల్ ప్రధాని అయితే దేశం ముక్కలే..కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైనా సంజయ్ విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ చెల్లని రూపాయి అని ఎద్దేవా చేశారు. విదేశాల్లోని చెల్లని రూపాయలను తీసుకొచ్చి సమ్మిట్ పెడితే ఒరిగేదేమిటి అని ప్రశ్నించారు. ప్రధాని అయ్యే అర్హతే రాహుల్ గాంధీకి లేదన్నారు. ఆయన పొరపాటున ప్రధాని అయితే దేశం ముక్కలవడం తథ్యమని సంజయ్ వ్యాఖ్యానించారు.

అధికారంలో ఉన్నప్పుడు పేదవారిని పట్టించుకోని

ఇచ్చింది. వారు కట్టిన కాళేశ్వరం కూలి పోయింది తప్ప.. దొరల పాలనలో పేదవారికి ఇళ్లు లభించలేదు. మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులు ఉన్న నియోజకవర్గంలో కూడా ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా.. అభివృద్ధిని కుంటుపడనీయలేదు. వరి వేస్తే ఉరి అని ఆనాటి దొర చెబితే.. ఇందిరమ్మ ప్రభుత్వం.. వరికి 500 రూపాయల బోనస్‌తో పాటు మద్దతు ధరను కూడా ఇచ్చింది’ అంటూ మంత్రి ప్రజా పాలన గురించి తెలియజేశారు.

మావోయిస్టుల

వెల్లడించారు. గిరిజన వర్గాలు ఎల్లప్పుడూ అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడ్డాయని ప్రశంసించారు. దేశంలో 50 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడం, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్ సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటని అన్నారు.

“మావోల హింస వల్ల గిరిజన సమాజం ఎక్కువగా నష్టం పోయింది. 2014లో దేశంలోని దాదాపు 125 జిల్లాలు మావోయిజం, నక్సలిజంతో ఇబ్బందిపడ్డాయి. ఏటా వందలాది హింసాత్మక ఘటనలు జరిగేవి. ఈ ఘటనల్లో వేలాది మంది అమాయకులు తమ ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చింది. మృతుల్లో ఆదివాసీ సోదర సోదరీమణులే అత్యధిక సంఖ్యలో ఉండేవారు. గత ప్రభుత్వాలు మావోయిజం, నక్సలిజం బారిన పడిన గిరిజనులను గాలికి వదిలేశాయి. గిరిజనుల హక్కులను లాక్కున్నా నోటికి తాళం వేసుకుని కూర్చున్నారు. గిరిజన సమాజ సోదర సోదరీమణులను కనీసం ఓటు కూడా వేయనిచ్చేవారు కాదు. అప్పటి ప్రభుత్వాలు కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తూ కళ్లు మూసుకున్నాయి. నేడు నక్సలిజం-మావోయిజం పూర్తిగా అంతం కావడంతో గిరిజన సమాజానికి చెందిన తల్లులు, సోదరీమణులు మాకు తమ ఆశీస్సులను అందిస్తున్నారు. దేశం సాధించిన విజయాల్లో నక్సలిజం-మావోయిజం నుంచి విముక్తి పొందడం కూడా ఒకటి. కొద్ది రోజుల క్రితమే ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ కేంద్రంలో నేను భద్రతా దళాలతో కలిసి దీపావళి జరుపుకొన్నాను. ఒకప్పుడు ప్రజలు వెళ్లడానికి కూడా భయపడిన ప్రాంతం అది. గడ్చిరోలితో సహా నక్సల్ ప్రభావిత ప్రాంతాలన్నింటిలోనూ ఇప్పుడు కేవలం దీపావళి దీపాలే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక కొత్త ఆశాకిరణం కూడా ప్రసరించింది.”

---నరేంద్ర మోదీ, ప్రధానమంత్రిబిర్సా ముండా జయంతికి దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా కార్యక్రమాలు

‘జనజాతియ గౌరవ్ దివస్’ అనేది గిరిజన సమాజం గౌరవానికి, గిరిజన నాయకుడు బిర్సా ముండా అందించిన స్ఫూర్తికి సంబంధించిన పండుగ అని ప్రధాని మోదీ అభివర్ణించారు. “2021 నవంబర్ 15 నుంచి ‘జనజాతియ గౌరవ్ దివస్’ (గిరిజన గౌరవ దినోత్సవం) జరుపుకొంటున్నాం. నేడు ఇది ఒక జాతీయ వేడుకగా మారింది. గతేడాది భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా కార్యక్రమాలు జరిగాయి. వీటిలో కోట్ల మంది పౌరులు పాల్గొన్నారు. ఒకప్పుడు అనేక పండుగలు, సందర్భాలు విదేశీ దృక్కోణం నుంచి నిర్ణయించేవారు. కానీ నేడు, భారతదేశం తన వారసత్వాన్ని, చరిత్రను, వీరులను స్వదేశీ గర్వంతో స్మరించుకుంటోంది. ఇది మన జాతీయ చైతన్యంలో వచ్చిన ఒక పెద్ద మార్పునకు సంకేతం.” అని ప్రధాని మోదీ అన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 15న జనజాతీయ గౌరవ్ దివస్‌ను పాటిస్తారు. 1875లో గిరిజన సమాజంలో జన్మించిన బిర్సా ముండా, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన గిరిజన ప్రతిఘటనలో ప్రముఖ నాయకుడిగా ఎదిగారు.

చలికాలంలో షుగర్ పెరగొద్దంటే ఏం చేయాలో తెలుసా? డైటీషియన్ చెప్పినట్టు ఫాలో అయితే చాలు!

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు శరీరంలో ఒత్తిడి హార్మోన్లు ఎక్కువగా విడుదలవుతాయి. ఇవి కాలేయం నుంచి ఎక్కువ గ్లూకోజ్‌ను రక్తంలోకి విడుదల చేసేలా ప్రేరేపిస్తాయి. అలాగే ఇన్సులిన్ నిరోధకతను పెంచుతాయి. అందుకే ఆహారం మారకపోయినా చలికాలంలో కొందరికి షుగర్ లెవెల్స్ పెరుగుతాయి.చలికాలం ప్రారంభమైంది. ఇప్పటికే చలిగాలులు ఎక్కువగా వీస్తున్నాయి. శీతాకాలం రాగానే వాతావరణం చల్లబడటంతో మన ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్‌లో మార్పులు వస్తాయి. వేడి వేడిగా తినాలని కోరుకుంటారు. దీంతో ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తింటారు. ఇది ఆరోగ్యానికి ఎంత మాత్రం మంచిది కాదు. మరోవైపు సాధారణ వ్యక్తులతో పోలీస్తే షుగర్ ఉన్నవారు శీతాకాలంలో ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డైటెటిక్స్ శ్రీమతి అర్చన (కిమ్స్, మహాదేవపుర, బెంగళూరు) సూచిస్తున్నారు.

సాధారణంగా డయాబెటిక్ పేషంట్లు తిండి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏది పడితే అది తింటే రక్తంలో షుగర్ స్థాయిలు అదుపు తప్పే ప్రమాదం ఉంది. చలికాలంలో షుగర్ పేషెంట్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాల్ని డైటీషియన్ అర్చన వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

మైదానంలో అగ్రెసివ్ సెలబ్రేషన్స్.. పాకిస్థాన్‌లోనూ సెన్సేషన్‌గా తెలంగాణ కుర్రాడు.. యశ్‌వీర్ గౌడ్ వివరాలివే..!
గిరిబాబుతో 55 ఏళ్ల సాన్నిహిత్యం.. గొప్ప స్నేహితుడిని కోల్పోయా: మోహన్ బాబు ఎమోషనల్
‘నేనూ, కృష్ణవంశీ విడిపోలేదు.. కానీ వేర్వేరుగా ఉంటున్నాం’.. విడాకుల రూమర్స్‌పై రమ్యకృష్ణ క్లారిటీ
ఋషుు: 47 ఏళ్ల వయసులో పాతికేళ్ల యువతిలా గ్లామర్ ట్రీట్... ‘బావలే బావలే’ పాటతో ట్రెండింగ్‌లో నర్గీస్ ఫక్రీ
చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం ముఖ్యం. దీంతో సహజంగానే వేడివేడిగా, రుచికరంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా ఇష్టపడతాం. ముఖ్యంగా తీపి పదార్థాలు, నూనెలో వేయించిన వంటకాలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే భోజనం వైపు మనసు మళ్లుతుంది.వీటిలో కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్ని అదుపులో ఉంచడాన్ని కష్టతరం చేసాయి. దీనికి తోడు చలి కారణంగా శారీరక శ్రమ తగ్గడం కూడా రక్తంలో షుగర్ లెవెల్స్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది.షుగర్ తగ్గేందుకు ఏం చేయాలి, ఎండలో ఎక్కువసేపు ఉంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయా, ఎక్స్‌పర్ట్స్ ఏమంటున్నారంటేఇది చదివారా:షుగర్ తగ్గేందుకు ఏం చేయాలి, ఎండలో ఎక్కువసేపు ఉంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయా, ఎక్స్‌పర్ట్స్ ఏమంటున్నారంటేశీతాకాలంలో ప్రత్యేకంగా



తయారుచేసే వంటకాల్ని ఎక్కువగా తినడం ఒక ప్రధాన సమస్య. ఉదాహరణకు క్యారెట్ హల్వా, రకరకాల స్వీట్లు, పరాటాలు వంటివి ఈ సీజన్‌లో ఎక్కువగా తీసుకుంటారు. వీటిలో చక్కెర, మైదా, శాచురేటెడ్ ఫ్యాట్స్ (చెడు కొవ్వులు) అధిక మొత్తంలో ఉంటాయి. వీటిని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేకపోయినా, బ్లడ్ షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరగకుండా ఉండాలంటే వాటిని ఎంత పరిమాణంలో తింటున్నామనే దానిపై తప్పనిసరిగా నియంత్రణ ఉండాలి.చలికాలంలో పాలకూర, మెంతికూర, క్యారెట్, క్యాలీఫ్లవర్, బ్రకోలీ, ముల్లంగి వంటి పోషకాలు నిండిన కూరగాయలు పుష్కలంగా లభిస్తాయి. వీటిలో డైటరీ ఫైబర్, విటమిన్లు మెండుగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు బ్లడ్ షుగర్ స్థాయిల్ని నియంత్రించడంలో సాయపడతాయి. అయితే, సహజసిద్ధమైన తీపి ఉండే క్యారెట్, బీట్‌రూట్ వంటి కూరగాయలు, పండ్లను కూడా షుగర్ ఉన్నవారు మితంగానే తీసుకోవాలి.

చలికాలంలో చాలామంది నిర్లక్ష్యం చేసే ముఖ్యమైన విషయం ‘హైడ్రేషన్’ (నీరు తాగడం). వాతావరణం చల్లగా ఉండటం వల్ల దాహం వేయదు, ఫలితంగా నీరు చాలా తక్కువగా తాగుతారు. ఇది శరీరంలో నీటి శాతం తగ్గడానికి దారితీస్తుంది. శరీరంలో నీరు తగ్గినప్పుడు రక్తంలో గ్లూకోజ్ గాఢత పెరిగి షుగర్ లెవెల్స్ హెచ్చుతగ్గులకు లోనవుతాయి. కాబట్టి బయట వాతావరణం ఎంత చల్లగా ఉన్నా, రోజంతా తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం.

డయాబెటిక్ పేషంట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పూట భోజనాన్ని మానేయకూడదు. ప్రతిరోజూ ఒకే సమయానికి భోజనం చేసేలా సమయపాలన పాటించాలి. అలాగే చలి ఎక్కువగా ఉందని వ్యాయామం ఆపేయకుండా, ఇంట్లోనే చిన్నపాటి వర్కవుట్లు చేయడం లేదా ఎండ వచ్చిన తర్వాత, వాతావరణం కాస్త వెచ్చగా ఉన్నప్పుడు వాకింగ్‌కు వెళ్లడం మంచిది.

చివరగా డయాబెటిస్ ఉన్నవారు శీతాకాలపు ఆహారాలకు

ప్రజా అక్షరం న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

దొడ్డి కొమురయ్య జయంతి

ప్రజా అక్షరం నవంబర్ 14 దొడ్డి కొమురయ్య 108 జయంతి పురస్కరించుకొని ఈరోజు చేర్యాల అంగడి బజార్లో శిలాఫలకం దగ్గర పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు వజ్రోజు శంకరాచారి గారితో. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దొడ్డి కొమురయ్యకు తామర పత్రం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా చేర్యాల మండలంలో కమలాయపల్లి గ్రామంలో 10 కరాల భూమి ఇవ్వడం జరిగింది రజాకాలలో పోరాటం చేసిన యోధుడు అనిపించుకున్నాడు. మన దొడ్డి కొమురయ్య నల్లగొండ జిల్లా చేర్యాల తాలూకాలో కమలాయపల్లికి గ్రామానికి చెందిన దొడ్డు కొమరయ అతని ధైర్యానికి రజాకాలను తరిమికొట్టిన చరిత్ర ఉన్నది. సమానత్వం. గౌరవం అందరికి చదువు కావాలని పోరాటం చేసిన వీర యోధుడు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దొడ్డి కొమురయ్యకు కమలాయపల్లి తమ్ర పత్రం ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. స్వతంత్ర సమయు సమరయోధులుగా ఆయనకు ఇందిరాగాంధీ చేతుల మీదుగా విశిష్టత పత్రం అందజేశారు. దొడ్డు కొమురయ్య గారికి ఇద్దరు కుమారులు నరహరి గోపికృష్ణ. ఇద్దరు కూతుళ్లు ప్రతి సంవత్సరము కొమురయ్య జయంతి చేర్యాల గ్రామంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తా ఉన్నారు. అదేవిధంగా ఈరోజు ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ కొమ్మూరి



ప్రశాంత్ రెడ్డి. మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో కొమురయ్య ఈ ప్రాంతంలో సాహసాలకు వీర యోధుడు అన్నారు. టౌన్ ప్రెసిడెంట్ ప్రశాంత్. తెలంగాణ కల్చర్ సోదరులు దరువు అంజన్న మాట్లాడుతూ పల్లె గ్రామంలో అయినా దొడ్డు కొమురయ్య వశీటివారు వీర యోధులుగా ఉండడం ఈ ప్రాంతానికి గౌరవ కారణమని ఉన్నారు అదేవిధంగా వాళ్ళ కుమారులు దేశం కోసం ఆర్మీ లో పనిచేయడం దేశాన్ని కాపాడడం తండ్రి లక్షణాలు కుమారునికి వచ్చినయ్ అని కొనియా డరు. పిఎస్ఏ చైర్మన్ కృష్ణ. వైస్ చైర్మన్ బోయిని శ్రీనివాస్. ఆత్మ కమిటీ చైర్మన తిరుపతి.మంజి మల్లేశం మండల అధ్యక్షుడు. మద్దూరు మండల అధ్యక్షులు మారేళ్ల భాస్కర్ రెడ్డి .కన్వీనర్ ఏడుకొండలు..కార్యదర్శి కొలుపుల రాజేష్. దొడ్డి శ్రీనివాస్ ఎక్స్ మాజీ కౌన్సిలర్ హుస్తాబాద్.వజ కౌన్సిలర్ ముత్యాల తార యాదగిరి.సింగపాక బాలయ్య. కాళీ దుర్గ ప్రసాద్ పంజ కనకయ్య. ఏంటి రాజు. కొలుపుల శంకరయ్య. చేన్న భాస్కర్. మాజీ సర్పంచ్ అంజయ్య. తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డీకే అరుణమ్మ

లంకాల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేత



నర్వ నవంబర్ 15(ప్రజా అక్షరం) మండల పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో లంకాల గ్రామానికి చెందిన సదువు వెంకటరెడ్డి, తూంపల్లి కృష్ణారెడ్డిలకు ఎంపీ డీకే అరుణమ్మ చెక్కులను అందజేశారు. బీజేపీ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి సూచనల మేరకు, నర్వ మండల బీజేపీ అధ్యక్షుడు అజిత సింహారెడ్డి ఆధ్వర్యంలో లంకాల గ్రామ ఉపసర్పంచ్ విజయ్ రామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిన ఆర్థిక సాయం లబ్ధిదారులకు వైద్య ఖర్చుల విషయంలో ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా కమిటీ సభ్యులు సాకలి బుజ్జన్న, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అయ్యన్న, నర్వ మండల మాజీ అధ్యక్షుడు శ్రీధర్ శెట్టి, లంకాల బూత్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ ఎస్ ఐ హాస్పిటల్లో మందుల కొరతను వెంటనే తీర్చాలి

కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాన్ని అందించాలిఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.వెంకన్న



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 15 :-రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ ఉన్నప్పటికిని దానిలో సరైన మందులు లేక కాంట్రాక్ట్ కార్మికులకు సక్రమంగా వైద్యం అందడం లేదు సింగరేణి, ఎన్టీపీసీ,ఆర్ ఎఫ్ సి ఎల్, అల్ట్రాటెక్ లాంటి సంస్థలు ఇక్కడ ఉన్నప్పటికీ వీటిలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం వారికి మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఉన్న ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో ఎలాంటి మందులు కూడా అందుబాటులో లేకపోవడం హాస్పిటల్ పనితీరుకు అద్దం పడుతున్నది ప్రతినెలా కార్మికుల నుండి రెండు నుంచి మూడు కోట్ల రూపాయలు ఇన్సూరెన్స్ నిధికి జమ అవుతున్నప్పటికీ దానికి తగ్గ స్థాయిలో వైద్యం ఇక్కడి కార్మికులకు అందడం లేదు బీపీ షుగర్,జ్వరం,నొప్పులకు సంబంధించిన మందులు అందుబాటులో లేకపోవడం మూలంగా ఇక్కడ డిస్పెన్సరీ నుంచి హైదరాబాదు లాంటి దూర ప్రాంతాలకు పంపడం అక్కడ కూడా సరైన మందులు లేకపోవడం మూలంగా కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్న పరిస్థితి కొనసాగుతున్నది. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో వంద పడకల ఆసుపత్రి కోసం ఇక్కడి ప్రజాప్రతినిధులు కార్మిక సంఘాలు ప్రయత్నాలు చేస్తున్నారు.అంతకంటే ముందుగా ప్రస్తుతం ఉన్న డిస్పెన్సరీలో అన్ని రకాల మందులను అందుబాటులోకి ఉంచాల్సిన అవసరం ఉన్నది.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని హాస్పిటల్ పనితీరును మెరుగుపరిచే విధంగా, ఈఎస్ఐ హాస్పిటల్ లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.వెంకన్న తెలిపారు.

జీవిత కాలం ఒకే జెండా మోయడం కమ్యూనిస్టులకే సాధ్యం

సిపిఐ సీనియర్ నాయకులు అసాల మధునయ్య సంస్మరణ సభలో నివాళులు అర్పించిన సిపిఐ శ్రేణులు



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 15 :- సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మాజీ లెనిన్ నగర్ శాఖ కార్యదర్శి కామ్రేడ్ ఆసాల మధునయ్య సంస్మరణ సభ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో లెనిన్ నగర్ శాఖ కార్యదర్శి సిరిసిల్ల మల్లేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్,గోశిక మోహన్,సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య మధునయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు లెనిన్ నగర్ శాఖ కార్యదర్శిగా పనిచేసిన అసాల మధునయ్య మరణం పార్టీకి తీరనిలోటని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు.లెనిన్ నగర్ శాఖ నిర్మాణంలో ముందు నుండి పనిచేయడం గాక ఆ బస్తీకి లెనిన్ నగర్ అనే పేరును పెట్టి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఎంతగానో కృషిచేసిన నాయకుడు అని అన్నారు. పూటకు ఒక జెండా పూటకో కండువా మారుస్తున్న కాలంలో నీతి నిజాయితీలకు కట్టుబడి కడవరకు కమ్యూనిస్టు పార్టీ జెండాను భుజానమోసిన మధునయ్య సేవలను స్మరించారు.జీవితకాలం ఒకే జెండా మోసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కే స్వామి,మాటేటి శంకర్,రాజారత్నం,అసాల రమ, రేణిగుంట్ల ప్రీతం,ఆసాలా నవీన్,శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం,తోడుపునూరి రమేష్ కుమార్, ఆసాల కొమురయ్య,కొండ్రా రాజయ్య మరియు మధునయ్య కుటుంబ సభ్యులు ఆసాల లెనిన్,ఆసాల కిషోర్ తదితరులు ఉన్నారు.

నేడే మక్తల్‌లో కొత్త పింఛన్ల పంపిణీ

నర్వ మండలానికి 430 కొత్త పింఛన్లు మంజూరు ద్వారకా ఫంక్షన్ హాల్‌లో పంపిణీ చేయనున్న మంత్రి వాకిటి శ్రీహరి

నర్వ, నవంబర్15(ప్రజా అక్షరం న్యూస్) మక్తల్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నేడు మక్తల్ పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు నర్వ ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్త పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నర్వ మండలానికి సంబంధించి మొత్తం 430 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని, అర్హులైన లబ్ధిదారులందరూ మక్తల్‌లో నిర్వహించే కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.అదేవిధంగా అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు మంజూరు కాని వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వారు మరోసారి దరఖాస్తు చేసుకుంటే సంబంధిత గ్రామ కార్యదర్శి ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, అర్హులైన వారికి పింఛన్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని వెల్లడించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

జర్నలిస్టు మధు కు మాతృవియోగం టియుడబ్ల్యూజే (ఐజేయు)సంతాపం:

చిట్యాల నవంబర్ 15 (ప్రజా అక్షరం ప్రతినిధి): చిట్యాల పట్టణానికి చెందిన జర్నలిస్టు కూనూరు మధు మాతృమూర్తి కూనూరు ముత్తమ్మ శనివారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న టియూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టుల బృందం మధు నివాసానికి వెళ్లి ముత్తమ్మ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మధును వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) వెళ్లి ముత్తమ్మ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మధును వారి కుటుంబ సభ్యులను పరామర్శించిజిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న, జిల్లా కార్యదర్శి పెద్ది నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, నకిరేకల్ నియోజకవర్గ సభ్యులు జిట్ట మల్లేష్, మండల కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అమరోజు వెంకన్న, చికిలంమెట్ల మెహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌తో పాటు అన్ని నియోజకవర్గాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి

నకిరేకల్ నియోజకవర్గానికి రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించాలి: బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్:



చిట్యాల,నవంబర్ 15 (ప్రజా అక్షరం ప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిని ఆదివారం బిజెపి చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ సందర్శించారు. ఇటీవల ముఖ్యమంత్రి కొండారెడ్డిపల్లిలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు, తన నియోజకవర్గమైన కొడంగల్‌ను రూ.10 వేల కోట్లతో అభివృద్ధి చేస్తానని బహిరంగ సభలో ప్రకటించిన నేపథ్యంలో స్పందించారు.ఈ సందర్భంగా గుండాల నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌ను అభివృద్ధి చేయడంలో తప్పులేదని, అయితే ఆయన కేవలం కొడంగల్ నియోజకవర్గానికి మాత్రమే ముఖ్యమంత్రి కాదని, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గానికి కూడా రూ.10 వేల కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, చిట్యాల మున్సిపల్ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.కొడంగల్ తరహాలోనే నకిరేకల్ నియోజకవర్గానికి కూడా ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించి, చిట్యాల పట్టణాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చే వరకు ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ప్రజా అక్షరం న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

కుమార్తె పుట్టినరోజున తబితా ఆశ్రమానికి 50 వేల విరాళం



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 15 :-పూలవేణి క్రాంతి కుమార్ – అనిత దంపతుల చిన్న కుమార్తె కృతి నందన 3వ పుట్టినరోజు సందర్భంగా వారు తబితా ఆశ్రమానికి రూ. 50,000 విరాళంగా అందజేశారు. సాధారణంగా పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు,బంధుమిత్రుల మధ్య జరుపుకుంటారు.కానీ తమ ఆనందాన్ని ఆశ్రమంలోని పిల్లలతో పంచుకోవాలనే గొప్ప సంకల్పంతో క్రాంతి కుమార్ దంపతులు తమ కుమార్తె పుట్టినరోజును తబితా జరుపుకు ంటారు.కానీ తమ ఆనందాన్నిజరుపుకు ంటారు.కానీ తమ ఆనందాన్నిఆశ్రమంలోని చిన్నారుల మధ్య జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఎంతో ఆనందంగా జరిగాయి.కృతి నందన చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి,వారితో ఆనందకరమైన క్షణాలను పంచుకుంది.అలాగే ఆశ్రమంలోని పిల్లలకు ప్రత్యేకంగా భోజనం ఏర్పాటు చేయడంతో పాటు వస్త్రాలను కూడా అందజేశారు.అంతేకాకుండా ఆశ్రమంలోని పిల్లల సంక్షేమం,విద్యాభివృద్ధి మరియు వారి ఉజ్వల భవిష్యత్తు కోసం రూ. 50,000 విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా తబితా ఆశ్రమ వ్యవస్థాపకులు భూక్యా వీరేందర్ మాట్లాడుతూ పిల్లల పట్ల క్రాంతి కుమార్ దంపతులు చూపిస్తున్న ప్రేమ,ఆప్యాయత అభినందనీయమని అన్నారు. పుట్టినరోజు వేడుకను కేవలం సంబరంగా కాకుండా,ఆశ్రమ పిల్లలతో ఆనందాన్ని పంచుకుంటూ,వారికి భోజనం, వస్త్రాలు అందించి వారి జీవితాల్లో సంతోషాన్ని నింపడం ఎంతో గొప్ప విషయమని ప్రశంసించారు.తబితా ఆశ్రమ కుటుంబం తరఫున కృతి నందనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమానికి సహకరించిన క్రాంతి కుమార్ – అనిత దంపతులకు,వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మనాలి ఠాకూర్



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 15 :-రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖనిలోని కొందండ రామాలయం ప్రాంగణంలో గల అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేదమంత్రాల నడుమ జరిగిన హోమం కార్యక్రమంలో భక్తితో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ పూజారులు ఆమెకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు.అయ్యప్ప స్వామివారి కృప, గణపతి ఆశీస్సులు రామగుండం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ ప్రార్థించారు.

కారు ఢీకొని యువకుడి మృతి.



కోనాయిపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం.. ఆసుపత్రికి తరలిస్తుండగా మృత్యువాత.



దౌల్తాబాద్, నవంబర్ 15(ప్రజా అక్షరం) రోడ్డు ప్రమాదం ఓ యువకుడి నిండు ప్రాణాన్ని బలిగొంది. ఎదురుగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో అదుపుతప్పిన బైక్ వెనుక నుంచి వస్తున్న అశోక్ లేల్యాండ్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన మర్దగళ్ల బాబు (26) ఆదివారం దౌల్తాబాద్ నుంచి తన స్వగ్రామమైన ఉప్పర్‌పల్లికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో కోనాయిపల్లి గ్రామ శివారుకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న కారు అతడి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్ అదుపుతప్పి వెనుక నుంచి వస్తున్న అశోక్ లేల్యాండ్ వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్తున్న మార్గమధ్యంలోనే బాబు ప్రాణాలు విడిచాడు. చేతికందివచ్చిన కుమారుడు అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. యువకుడి మృతితో ఉప్పర్‌పల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దౌల్తాబాద్ ఎస్సై గంగాధర అరుణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన పెన్షన్ ప్రొసీడింగ్లు , చెక్కుల పంపిణీ

నవంబర్ 15 ప్రజా అక్షరం వార్తలు

కృష్ణ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, మక్తల్ శాసనసభ్యులు శ్రీ డా. వాకిటి శ్రీహరి గారి చేతులమీదుగా మక్తల్ రాయల్ ఫంక్షన్ హాల్ లో నూతన పెన్షన్ ప్రొసీడింగ్స్ మరియు జవీ=ఖీ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

తేదీ: 16-11-2026
వేదిక: రాయల్ ఫంక్షన్ హాల్, మక్తల్

సమయం: మధ్యాహ్నం 02:00 గంటలకు

కావున కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, చీూఖ×, బీసీ, మైనారిటీ, ఎస్సీ సెల్ నాయకులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు మరియు సంబంధిత లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాము.

కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
షేక్ సర్వరాజ్
కృష్ణ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
విజప్ప గౌడ



యాదగిరి గౌడ్ ను పరామర్శించిన : ఇంజ మహేష్ మాదిగ



రాజాపేట నవంబర్15(ప్రజా అక్షరం): యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండల పోలీస్ స్టేషన్లో, హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న.. కొండ యాదగిరి గౌడ్ తండ్రి కొండ పెద్ద లింగయ్య గౌడ్ గారు ఇటీవలే మరణించినందున, విషయం తెలుసుకున్న, మాదిగ మాదిగ ఉప కులాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు, ఇంజ మహేష్ మాదిగ, యాదగిరి గౌడ్ గారి స్వగ్రామమైన నకిరేకల్ కి వెళ్లి పరమశించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట్ట సత్యనారాయణ, బండారి రవివర్ధన్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.ం

శీతాకాలంలో అధికమయ్యే వాయు కాలుష్యం.. ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త పడాల్సిందే..



ఢిల్లీలో శీతాకాలంలో పెరిగే వాయు కాలుష్యం కళ్లలో మంట, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులకే పరిమితం కాదు. గాలిలోని సూక్ష్మ కాలుష్య కణాలు ఊపిరితిత్తుల్లోకి లోతుగా చేరి వాపును కలిగించడంతోపాటు గుండెపైనా ప్రభావం చూపుతాయి. కాలుష్య గాలిని సిగరెట్ పొగతో పోల్చినప్పటికీ, 15 రోజుల కాలుష్య ప్రభావాన్ని నిర్దిష్ట సంఖ్యలో సిగరెట్లు తాగడంతో సమానంగా లెక్కించడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. పీఎం 2.5, పీఎం 10 కణాలు, నైట్రోజన్ డయాక్సైడ్, ఓజోన్ వంటి కాలుష్య పదార్థాలు శ్వాసకోశాన్ని దెబ్బతీస్తాయి. వాహనాల పొగ, పరిశ్రమలు, నిర్మాణ దుమ్ము, చెత్తను కాల్చడం వంటివి కాలుష్యానికి ప్రధాన కారణాలు. శీతాకాలంలో వాతావరణ పరిస్థితుల వల్ల ఇవి భూమికి దగ్గరగా పేరుకుపోతాయి. కాలుష్య ప్రభావం వ్యక్తి ఆరోగ్యం, వయస్సు, ఇప్పటికే ఉన్న వ్యాధులు, కాలుష్యానికి గురయ్యే సమయంపై ఆధారపడి ఉంటుంది.అధిక కాలుష్యానికి గురైతే వ్యాధులు, కాలుష్యానికి గురయ్యే సవకనిపించే లక్షణాలు..మొదటి మూడు రోజుల్లో కళ్లలో ఎర్రదనం, దురద, నీరు కారడం, తుమ్ములు, గొంతునొప్పి, దగ్గు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. నాలుగు నుంచి ఏడు రోజుల పాటు కాలుష్యానికి గురైతే దగ్గు, పిల్లికూతలు, ఛాతీలో అసౌకర్యం, ఆయాసం పెరుగుతుంది. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారిలో సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనంలో స్వల్పకాలిక కాలుష్య ప్రభావానికి, తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో అత్యవసర విభాగానికి వచ్చే సందర్భాలకు మధ్య సంబంధం ఉన్నట్లు గుర్తించారు. 8 నుంచి 15 రోజుల పాటు కాలుష్యానికి గురైతే శ్వాసకోశంలో వాపు కొనసాగుతుంది. సూక్ష్మ కణాలు రక్తనాళాలు, గుండె పనితీరుపైనా ప్రభావం చూపి గుండెపోటు, పక్షవాతం ప్రమాదాన్ని పెంచుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.వీరికి ప్రమాదం ఎక్కువ.. పిల్లలు, వృద్ధులు, ఉబ్బసం లేదా సీఓపీడీ ఉన్నవారు, గుండె జబ్బులతో బాధపడేవారు, గర్భిణులు కాలుష్య ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి చెందుతుండడం, వృద్ధుల్లో ఇతర ఆరోగ్య సమస్యలు ఉండడం ఇందుకు కారణాలు. అయితే 15 రోజుల కాలుష్య ప్రభావం వల్ల ప్రతి ఒక్కరికీ శాశ్వత ఊపిరితిత్తుల నష్టం జరుగుతుందని చెప్పలేం. కొందరిలో కొన్ని గంటల్లోనే లక్షణాలు కనిపిస్తే, మరికొందరిలో వెంటనే మార్పులు కనిపించవు. లక్షణాలు లేకపోవడం వల్ల కాలుష్యం హానికరం కాదని భావించకూడదు.

మధుమేహం ఉంటే స్వీట్లకు బదులుగా వీటిని తినవచ్చు.. పోషకాలు, శక్తి రెండూ వస్తాయి..



మధుమేహం ఉంటే స్వీట్లకు బదులుగా వీటిని తినవచ్చు.. పోషకాలు, శక్తి రెండూ వస్తాయి..వండుగలు వచ్చాయంటే స్వీట్లు, పిండి వంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే మధుమేహం ఉన్నవారు, ఆరోగ్యంపై శ్రద్ధ చూపేవారు తీపి పదార్థాలు తినాలంటే కొంత ఆందోళన చెందుతుంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయనే భయంతో పండుగల సమయంలోనూ తీపి పదార్థాలకు దూరంగా ఉంటారు. అలాంటి వారికి తాజా ఖర్జూరాలతో తయారుచేసిన శనగపిండి లడ్డూలు ఒక ప్రత్యామ్నాయంగా ఉంటాయని పోషకాహార నిపుణురాలు సూచిస్తున్నారు. సాధారణ చక్కెరకు బదులుగా తాజా ఖర్జూరాలను ఉపయోగించి ఈ లడ్డూలను తయారుచేయవచ్చని వారు చెబుతున్నారు. గ్లైసెమిక్ సూచీ మధ్యస్థంగానే..ఖర్జూరాల్లో గ్లైసెమిక్ సూచీ మధ్యస్థం నుంచి ఆరోగ్యంపై శ్రద్ధ చూపేవారు తీపి పదార్థాలు తినాలంటే కొంత ఆందోళన చెందుతుంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయనే భయంతో పండుగల సమయంలోనూ తీపి పదార్థాలకు దూరంగా ఉంటారు. అలాంటిభయంతో పండుగల సమయంలోనూ తీపి వారికి తాజా ఖర్జూరాలతో తయారుచేసిన శనగపిండి లడ్డూలు ఒక ప్రత్యామ్నాయంగా ఉంటాయని పోషకాహార నిపుణురాలు సూచిస్తున్నారు. సాధారణ చక్కెరకు బదులుగా తాజా ఖర్జూరాలను ఉపయోగించి ఈ లడ్డూలను తయారుచేయవచ్చని వారు తక్కువ స్థాయిలో ఉంటుందని, శనగపిండిలో ఇది చాలా తక్కువగా ఉంటుందని వివరించారు. ఈ రెండింటితో తయారుచేసిన లడ్డూల గ్లైసెమిక్ సూచీ 45 నుంచి 50 మధ్య ఉంటుందని, ఒక్కో లడ్డూలో గ్లైసెమిక్ లోడ్ 7 నుంచి 9 వరకు ఉంటుందని పేర్కొన్నారు. గ్లైసెమిక్ సూచీ అనేది ఆహారం తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు ఎంత వేగంగా పెరుగుతాయో తెలియజేసే కొలమానం. గ్లైసెమిక్ లోడ్ మాత్రం ఆహారంలో ఉండే పిండి పదార్థాల పరిమాణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ విలువలు తక్కువగా ఉండడం వల్ల ఈ లడ్డూలను తక్కువ గ్లైసెమిక్ ప్రభావం కలిగిన తీపి పదార్థంగా నిపుణులు అభివర్ణించారు.ఆహారం మార్పులు సరిపోవు.. ఇక రెండో రకం మధుమేహాన్ని నియంత్రించడానికి కేవలం ఆహారంలో మార్పులు చేసుకోవడం మాత్రమే సరిపోదని వివరించారు. శరీర ఆరోగ్యాన్ని సమగ్రంగా చూసుకోవడం కూడా ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో కార్టిసాల్ అనే హార్మోన్ స్థాయిలు పెరిగి రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం చూపుతుంది. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఉదయం ఖాళీ కడుపుతో ఉన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

ఈసారి ఓటర్లు పెరిగారు - 6 లక్షలకు చేరుకున్న ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తులు

హైదరాబాద్: రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలకు ఎమ్మెల్సీల ఎన్నిక ప్రక్రియ ఊపందుకుంది. రెండు నెలల క్రితం ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. మొన్నటి వరకు 2.5 లక్షలుగా ఉన్న దరఖాస్తులు రెండు వారాల్లోనే 6 లక్షలకు చేరుకున్నాయి. కాగా ఎన్నికల అధికారులు దీనిపై ముమ్మరంగా ప్రచారం చేశారు. మరికొన్ని రోజుల్లో తుది జాబితా విడదల అవ్వనుంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఎమ్మెల్సీ పదవికాలం మార్చి 29, 2027న ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాయి.తుది జాబితా విడుదల అప్పుడే!రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించనుంది. తుది ఓటర్ల జాబితాను డిసెంబర్ 30న ముద్రిస్తారు. ఎన్నికల షెడ్యూల్‌ను జనవరి మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు సమాచారం. తుది ఓటర్ల జాబితా తర్వాత దరఖాస్తులను పరిశీలించి, ఆమోదించిన దరఖాస్తులతో మరో రెండు అనుబంధ ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తారని అధికారులు చెబుతున్నారు.రికార్డు స్థాయిలో ఓటరు నమోదుగత ఎన్నికల్లో మూడు ఉమ్మడి జిల్లాల్లో అంటే ప్రస్తుత 9 జిల్లాల్లో 156 మండలాల నుంచి 5 లక్షల మంది ఓటర్లుగా నమోదు



చేసుకున్నారు. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అదనంగా లక్ష నుంచి రెండు లక్షల మంది చేరే సూచనలు ఉన్నాయని రాజకీయ పార్టీలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఓటరు నమోదు దరఖాస్తులపై నిఘాను పెంచారు. 6 లక్షల దరఖాస్తుల్లో ఇప్పటి వరకు కేవలం 2,57,309 దరఖాస్తులు మాత్రమే ఆమోదించారు. 6,330 దరఖాస్తులు తిరస్కరించగా, 3.35 లక్షలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.అప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చుఈ నెల 6 వరకు అందిన దరఖాస్తులను పరిశీలించి, 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించనున్నట్లు సుదర్శన్ రెడ్డి ఇటీవల తెలిపారు. ముసాయిదా జాబితా ప్రచురించిన తర్వాత ఈ నెల 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల సమయంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించి వచ్చే నెల 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తామన్నారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత నామినేషన్ల గడువు చివరి రోజు వరకు కూడా గ్రాడ్యుయేట్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ, కాంగ్రెస్? పార్టీలు వారి అభ్యర్థులను ఇదివరకే ఎంపిక చేశాయి. బీఆర్?ఎస్? నుంచి ఇంకా ఎవరినీ బరిలో నిలపలేదు. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడైన ఎన్?.రాంచందర్?రావును ఖరారు చేసినట్లు తెలిసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా ఆయనను ఎంపిక చేసినట్లు సమాచారం. మరికొన్ని రోజుల్లో ఆయన పేరును పార్టీ అధికారికంగా ప్రకటించనుంది.

సజ్జనార్ ఆస్తుల కొనుగోళ్లపై విచారణ జరిపించాలి



హైదరాబాద్, నవంబరు 15 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసుపై కీలక విషయాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలుగులోకి వచ్చిన ఫోన్ ట్యాపింగ్ కుంభకోణంలో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, వీఐపీలు, ఇతర కీలక వ్యక్తుల ఫోన్లపై నిఘా పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు.ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో పాటు, సజ్జనార్, రామకృష్ణారావు సహా పలువురు ఉన్నతాధికారుల ప్రమేయంపై ఆరోపణలు వచ్చినప్పటికీ, దర్యాప్తు పురోగతి, దాని దిశపై ఇంకా అనేక ప్రశ్నలు మిగిలే ఉన్నాయని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. ఈ దర్యాప్తు అసలు లక్ష్యం నుంచి పక్కదారి పట్టిందనే తీవ్రమైన అందోళనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అప్పటి పోలీస్ కమిషనర్ సజ్జనార్ పాత్రపైనా, ఈ కేసులోని అన్ని అంశాలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిగిందా..? లేదా అన్నదానిపైనా అనేక ఆరోపణలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెప్పారు. అనుమానాలకు తావివ్వకుండా ఈ అంశాలపై స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.

బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్, నవంబర్10: రాష్ట్రంలో బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాయిలర్ల సర్టిఫికెట్ల గడువు మరో మూడు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 465 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపిందని వివరించింది. దీంతో ఇంధన వినియోగాన్ని సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపింది.100 టన్నులు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బాయిలర్లకు ఈ వెసులుబాటు వర్తిస్తుందని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యుత్ కేంద్రాలు, చమురు, గ్యాస్ పరిశ్రమలకు ఊరట కలిగిస్తుంది. అలాగే పెట్రోలియం రిఫైనరీలు, పెట్రోకెమికల్‌తోపాటు ఎరువుల పరిశ్రమలకు వెసులుబాటు కల్పిస్తుంది. 2026, నవంబర్ 30వ తేదీ వరకు మాత్రమే గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ అమలు కానుంది. ఆరు నెలల్లో సర్టిఫికెట్ గడువు ముగిసే బాయిలర్లకు మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. భద్రతా ప్రమాణాలు, సాంకేతిక తనిఖీలు మాత్రం తప్పనిసరి అని జారీ చేసిన జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది.

అక్రమ అండాల సేకరణ వ్యవహారంలో దర్యాప్తు ముమ్మరం - ఒక్కో మహిళకు రూ.65 వేలు!

హైదరాబాద్: అండాల సేకరణ అక్రమ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వోల ఫిర్యాదుల మేరకు జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, మియాపూర్, మహంకాళి, మలక్‌పేట పోలీసు స్టేషన్లలో 5 ఐఎఫ్ఆర్‌లు నమోదు చేశారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినిక్స్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి మహిళలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి అండాల దానానికి ప్రలోభపెట్టినట్లు విచారణలో గుర్తించారు.ఒక్కో మహిళకు రూ.30 వేల ఇస్తామని ఆశ చూపి ఈ ప్రక్రియకు ఒప్పించినట్లు ఆరోపణ లున్నా యి. అంతేకాకుండా వైద్యుల పర్యవేక్షణ లేకుండానే మహిళలకు హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మహిళలను తీసుకొచ్చే ఫెసిలిటేటర్లతోనూ ప్రత్యేక ఒప్పందాలు చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఒక్కో మహిళను తీసుకొస్తే రూ.65



వేల వరకు చెల్లించేలా ఒప్పందాలు చేసుకోగా అండాల సంఖ్య, నాణ్యత తగ్గితే ఫెసిలిటేటర్లకు చెల్లించాల్సిన మొత్తంలో 50 శాతం కోత విధించేలా నిబంధనలు పెట్టినట్లు గుర్తించారు. మొత్తం 66 మంది మహిళల నుంచి అండాల సేకరణ చేసినట్లుగా తెలుస్తున్నా, అధికారులకు మాత్రం 47 మంది మహిళలకు సంబంధించిన రికార్డులే లభించాయి. మిగిలిన 19 మంది మహిళల వివరాలను ఏఆర్‌టీ బ్యాంక్ దాచిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఈ వ్యవహారంలో మల్కాజిగిరి పోలీసులు మూడు కేసులు నమోదు చేసి, ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. భారతీయ న్యాయ సంహితతోపాటు ఏఆర్‌టీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. తాజాగా మరో ఐదు కేసులు నమోదుకావడంతో ఈ అక్రమ దందాలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.క్రమ అండాల సేకరణ వ్యవహారాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ అత్యంత తీవ్రంగా పరిగణిస్తూ విచారణను కొనసాగి స్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మహిళా కమిషన్ ఎదుట హాజరుకావాలని 8 ఏఆర్‌టీ కేంద్రాలు, అండాల బ్యాంకులకు నోటీసులు జారీ చేయగా, ఆయా సంస్థల ప్రతినిధులు విచారణకు హాజరయ్యారు. ఆ సంస్థల యాజ మాన్యాలు స్వయంగా విచారణకు హాజరు కావాలని కమిషన్ స్పష్టంగా ఆదేశించినప్పటికీ, కొన్ని కేంద్రాల నుంచి కేవలం ప్రతినిధులు, సిబ్బంది మాత్రమే హాజరుకావడంపై చైర్?పర్సన్ నేరెళ్ల శారద తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి విచారణ తేదీన తప్పనిసరిగా యాజమాన్యాలు వ్యక్తిగతంగా హాజరవుతామని హామీ ఇవ్వడంతో విచారణను వాయిదా వేశారు.శుక్రవారం విచారణలో ఆయా ఏఆర్‌టీ కేంద్రాలు, అండాల బ్యాంకులు సమర్పించిన నివేదికలు, రికార్డులు, డోనర్ల వివరాలను కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా డోనర్ల వివరాల్లో పలు అవకతవకలు, అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చినట్లు చైర్?పర్సన్? తెలిపారు. సమర్పించిన వివరాల ప్రకారం సుమారు 90 శాతం మంది డోనర్లు ఇతర రాష్ట్రాలకు చెందినవారని చైర్‌పర్సన్ నేరెళ్ల శారద పేర్కొన్నారు. అండాల దానం చేయడానికి వస్తున్నారని ఆయ ఏఆర్?టీ కేంద్రాలు, అండాల బ్యాంకులు పేర్కొనడం ఆశ్చర్యకరం కలిగించడమే కాకుండా అనేక అనుమానాలకు తావిస్తోందని శారద తెలిపారు.

ఈ-సిగరెట్ల అక్రమ దందాపై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం! - ఈగల్ డీఎస్పీ

హైదరాబాద్ : హైదరాబాద్‌లో యువత, టీనేజర్లను లక్ష్యంగా చేసుకొని సాగుతున్న నిషేధిత ఈ-సిగరెట్ల అక్రమ దందాపై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోంది. రాయ దుర్గంలోని ఓ అవుట్‌లెట్‌పై దాడిచేసి భారీగా నిషేధిత వేప్స్, విదేశీ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. పన్నులు ఎగ్గొట్టి చైనా నుంచి అక్రమంగా దిగుమతి చేసుకుంటూ ర్యాపిడో, ఉబర్, ఓలా వంటి యాప్‌ల ద్వారా గుట్టుచ ప్పుడు కాకుండా డెలివరీ చేస్తున్నట్లు గుర్తించా మని ఈగల్ డీఎస్పీ మధు మోహన్?రెడ్డి తెలిపారు. ఈ అక్రమ దందాపై ఈటీవీ భారత్ ముఖాముఖిలో అనేక వివరాలు వెల్లడించారు. 2019 లో కేంద్ర ప్రభుత్వం వేప్స్, ఈ-సిగరెట లపై నిషేధం విధించింది. ఈజీ మనీ కోసం కొంతమంది వ్యక్తులు వీటిని చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం లాంటి ప్రాంతాల్లో



కేరళంకు చెందిన వ్యక్తులు కూల్?డ్రింక్?లు, పెర్?ఫ్యూమ్? షాపుల మాటున వేప్స్, ఈ-సిగరెట్ల దందా పకడ్బందీగా నడుపుతున్నట్లుగా గుర్తించాం. ఆయా షాపులకు సంబంధించి ప్రత్యేక వాట్సప్? గ్రూప్?ను క్రియేట్? చేసుకొని, ఆ గ్రూపులో కస్టమర్లను యాడ్? చేసుకుంటున్నారు. వేప్స్, ఈ-సిగరెట్ల కొత్త స్టాక్? వివరాలు ఆ గ్రూప్?లో పోస్ట్ చేస్తారు. రోజుకో ఫ్లేవర్? ఉందంటూ ఆ గ్రూప్?లో ఎక్కువగా ఉన్న టీనేజర్లను ఆకర్షిస్తున్నారు. కొన్ని షాపులోనే అమ్మకాలు చేస్తుండగా, మరికొన్ని వాట్సప్ ద్వారా ఆర్డర్ తీసుకుని కస్టమర్ లొకేషన్‌కు పోర్టర్ ద్వారా, ర్యాపిడో, ఉబర్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిసింది. పన్నులు చెల్లించకుండా అక్రమమార్గంలో దందా చేస్తున్నారు. మామూలు సిగరెట్ కంటే నాలుగు రెట్ల హానికరమైన నికోటిన్ కలిగి ఉండే ఈ-సిగరెట్ల వల్ల యువత ఆరోగ్యానిచెందిన వారు ఎక్కువగా దుబాయిలో ఉంటారు.విస్తరించి ఉన్నట్లుగా తెలుస్తోంది. ఎలాంటి టాక్స్? లేకుండా అక్రమ వ్యాపారం జరుగుతోంది. ఆ బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్? చేస్తున్నాం. ఈ దందా చేసే వారిపై దృష్టి పెడుతున్నాం.

కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌కు ఈడీ షాక్.. రూ.18.33 కోట్ల ఆస్తులు అటాచ్

హైదరాబాద్, నవంబరు 10 : కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ కేసులో ఈడీ అధికారులు చర్యలు చేపట్టారు. కల్లం పేరిరెడ్డి, కుటుంబ సభ్యులు, అనుచరుల ఆస్తులపై కొరడా ఝుళిపించారు. రూ.18.33 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఆస్తులను జప్తు చేశారు. బ్యాంకు రుణాల మోసం కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకున్నారు. 2010 - 2013 మధ్య ఎస్‌బీహెచ్ నుంచి రూ.24.57 కోట్ల రుణాలను ఈ గ్రూపు సంస్థలు పొందిన విషయం తెలిసిందే. నకిలీ, ఫోర్జరీ ఆస్తిపత్రాలను తనఖాగా కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ పెట్టి రుణాలు పొందినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.బ్యాంకుకు రూ.18.33 కోట్ల నష్టం కలిగించినట్లు కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. కల్లం మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ రామబ్రహ్మ మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ వినాయక ట్రేడర్స్ పేరుతో రుణాలు తీసుకున్నట్లు ఈడీ అధికారుల దర్యాప్తులో తేలింది. బంధువులు, ఉద్యోగులు, అనుచరుల పేర్లతో సుమారు 26 సంస్థలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మూడు సంస్థల క్యాష్ క్రెడిట్ ఖాతాల నుంచి రూ.23.81 కోట్ల నగదును ఉపసంహరించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. కార్మికులు, అకౌంటెంట్లు, కల్లం పేరిరెడ్డి పేర్లతో నగదు విత్‌డ్రా చేసినట్లు గుర్తించారు. రుణాల సొమ్ముతోనే పలు స్థిరాస్తులను కొనుగోళ్లు చేసినట్లు దర్యాప్తులో ఈడీ అధికారులు వెల్లడించారు. బంధువులు, అనుచరుల పేర్లకు ఎలాంటి నగదు చెల్లించకుండానే ఆస్తులను బదిలీ చేసినట్లు తెలిపారు.



ఏపీలో తెలంగాణ ఐపీఎస్ అధికారి రాజీవ్ హనుమంతుకు రోడ్డు ప్రమాదం



నెల్లూరు జిల్లా : తెలంగాణ రెవెన్యూ, స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, 2012 బ్యాచ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ హనుమంతు ప్రయాణిస్తున్న కారు ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆయనతో పాటు కుటుంబసభ్యులు గాయపడ్డారు. నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం చాపరాళ్లపల్లి సమీపంలోని 565వ నంబర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది.రాజీవ్ హనుమంతు తన కుటుంబసభ్యులతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని శ్రీశైలం వెళ్తుండగా, మార్గమధ్యంలో వారి కారు ఎదురుగా వచ్చిన ఓ స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న రాజీవ్ హనుమంతు, ఆయన కుటుంబసభ్యులు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి క్షతగాత్రులను తొలుత ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.

కొండగట్టులో భారీ కుంభకోణం.. రూ.23 కోట్ల నిధులు గోల్‌మాల్?

కొండగట్టు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో కోట్ల రూపాయల నిధులు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు రూ.23 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆడిట్ నివేదికలో తేలగా, ఈ వ్యవహారంపై ఏళ్ల తరబడి విచారణ ముందుకు సాగకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.2013-14 నుంచి 2017-18 మధ్య కాలంలో జరిగిన ఆడిట్‌లో ఈ భారీ వ్యత్యాసాలు బయటపడ్డాయి. తొలుత రూ.2.26 కోట్లుగా ఉన్న అభ్యంతరాలు, తదుపరి ఆడిట్‌లలో రూ.23 కోట్లకు చేరినట్లు తెలిసింది. హుండీ ద్వారా వచ్చిన డబ్బులు, ఆర్జిత సేవల టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం పూర్తిగా ఖజానాకు జమ కాలేదని, ప్రసాదాల తయారీకి కొనుగోలు చేసిన సరుకుల లెక్కల్లోనూ భారీ తేడాలు ఉన్నాయని ఆడిట్ విభాగం స్పష్టం చేసింది. ఈ నిధుల దుర్వినియోగానికి ఆలయ ఉద్యోగులే బాధ్యులని తేల్చి చెప్పింది.ఈ అక్రమాలపై విచారణ జరపాలని 2022లోనే అప్పటి ఆలయ ఈవో ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దీంతో వేములవాడ ఆలయ ఈవోను విచారణాధికారిగా నియమిస్తూ



అదే ఏడాది ఆగస్టులో ఆదేశాలు జారీ అయ్యాయి. 2025లో మరోసారి ఆదేశాలు ఇచ్చినా, విచారణ మాత్రం అంగుళం కూడా ముందుకు కదలలేదు. ఇటీవల విధుల్లో చేరిన ఓ కొత్త ఉద్యోగి ఈ ఫైల్‌ను గుర్తించి మళ్లీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.విచారణ నత్తనడకన సాగుతుండగానే, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల్లో కొందరు పదోన్నతులు పొంది ఇతర ఆలయాలకు బదిలీ కావడం గమనార్హం. మరికొందరు ఎలాంటి చర్యలు లేకుండానే ఉద్యోగ విరమణ పొందారు. దేవాదాయ శాఖలోని కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే విచారణను ఆలస్యం చేస్తూ అవినీతిపరులను కాపాడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, గత ఆగస్టులో ఇదే ఆలయంలో రూ.49.29 లక్షల నిధుల దుర్వినియోగానికి సంబంధించి నలుగురు ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఒకరిని ఉద్యోగం నుంచి తొలగించి, ముగ్గురి ఇంక్రిమెంట్లను నిలిపివేశారు. ప్రస్తుతం ఆలయంలో 60 ఏళ్ల తర్వాత చారిత్రాత్మక చందనోత్సవం నవంబర్ 16 నుంచి జరగనున్న తరుణంలో ఈ భారీ కుంభకోణం మళ్లీ తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

పంచాయతీ నామినేషన్ల వేళ.. అన్నమయ్య జిల్లాలో ఘర్షణలు, పలువురికి గాయాలు



అన్నమయ్య జిల్లా, నవంబర్ 15:
రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలోని రామాపురం మండలంలోని హసనాపురంలో రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తాయి. సిబ్బాల గ్రామ పంచాయతీకి సంబంధించి.. నామినేషన్లు కొనసాగుతున్న వేళ.. ఇరు వర్గాలు కొట్టుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. అప్రమత్తమైన పోలీసులు.. రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చి.. నామినేషన్ల ప్రక్రియను యథాతథంగా పూర్తి చేయించారు.

రామోజీరావు జయంతి - ఏపీ వ్యాప్తంగా బైక్ ర్యాలీలు

అమరావతి:అక్షర యోధుడు, రామోజీ గ్రూప్ సంస్థల వ్యవ స్థాపకులు, పద్మవిభూషణ్ స్వర్గీయ రామోజీ రావు జయంతి (నవంబర్ 16)ని ఏపీవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామోజీరావు ఆశయాలను స్మరించుకుంటూ ఈనాడు, ఈటీవీ, మార్గదర్శి, కళాంజలి సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు జిల్లాల్లో బైక్ ర్యాలీలు నిర్వహిం చారు.రామోజీరావు జయంతి సందర్భంగా విశాఖపట్నంలో మార్గదర్శి సిబ్బంది, ఖాతాదారులు మారథాన్ నిర్వహి ంచారు. ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు ఇది సాగింది. ఏలూరులో అశోక స్తూపం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించిన ఉద్యోగులు, ఫైర్ స్టేషన్, పాత బస్టాండ్ కూడళ్ల వద్ద మానవహారం చేపట్టారు. గుడివాడలో బైక్ ర్యాలీ అనంతరం బైపాస్ రోడ్డులోని మమత వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.కొత్త పట్నం బస్టాండ్ నుంచి : ఒంగోలులో డీఎస్పీ రాయపాటి శ్రీనివాస్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. కర్నూలు రోడ్డులోని మార్గదర్శి కార్యాలయం నుంచి కొత్తపట్నం బస్టాండ్, కలెక్టరేట్ మీదుగా ఈ ర్యాలీ సాగింది. తెలుగు జాతి పట్ల అంకితభావంతో పనిచేసిన



రామోజీరావు సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని డీఎస్పీ కొనియాడారు. విజయవాడలో పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బెంజ్ సర్కిల్ మీదుగా కళాంజలి షోరూమ్ వరకు సాగింది.పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు ప్రాంతాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. గుంటూరులో హిందూ కళాశాల మార్గదర్శి కార్యాలయం నుంచి కలెక్టరేట్, బృందావన్ గార్డెన్స్ మీదుగా ర్యాలీ సాగింది. మంగళగిరిలో బస్టాండ్ నుంచి నేతన్న సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది 'మార్గదర్శి మా విశ్వాసం' అని నినాదాలు చేశారు. తిరుపతిలో సుమారు 15 కిలోమీటర్ల మేర ర్యాలీ ఉత్సాహంగా సాగింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో సిబ్బందికి, ఖాతాదారులకు అల్పా హారం ఏర్పాటు చేశారు.రామోజీరావు అడుగుజాడల్లో : కడప, ప్రొద్దుటూరులో నిర్వహించిన ర్యాలీల్లో సిబ్బంది పాల్గొని రామోజీ రావు సేవలను స్మరించుకున్నారు. కాకినాడ, మచిలీపట్నం, మండపేట, నంద్యాల, అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు, విజయనగరం తదితర ప్రాంతాల్లో మార్గదర్శి సిబ్బంది భారీ ర్యాలీలు నిర్వహించారు. నీతి, నిజాయితీతో వ్యాపార సంస్థలను నడపటమే కాకుండా సమాజ శ్రేయస్సుకు పాటుపడిన వ్యక్తి రామోజీరావు అని సిబ్బంది కొనియాడారు. ఆయన ఎంతోమంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారని, ఆయన ఆశయాలను, విలువలను భావితరాలకు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఏపీకి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం - యాక్సెస్ ఈక్వాలిటీలో నెం.2

అమరావతి, :సంపదలోనే కాదు సామాన్యుడికి అందే అవకాశాల్లోనూ ఆంధ్రప్రదేశ్ సత్తా చాటుతోంది. ప్రజలకు సేవలు, సౌకర్యాలు అందించడంలో టాప్‌గా నిలిచింది. దేశవ్యా ప్తంగా యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో రెండో ర్యాంక్‌తో రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించింది. సామాజిక, ఆర్థిక భద్రతలో దేశంలోనే అగ్రగామిగా నిలిచి అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది.ఆర్థిక పరిస్థితులను విశ్లేషించి : అభివృద్ధి అంటే కేవలం సంపద సృష్టి మాత్రమే కాదు ఆ సంపదను ప్రజలకు అందుబాటులో ఉన్న అవకాశాలుగా మలచాలి. ఈ అంశం ప్రాతిపదికగా ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్ స్టడీస్ రూపొందించిన యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ ఏఈఐ-2026లో ఏపీ మెరుగైన పనితీరు కనబర్చింది. దేశంలోని 28 రాష్ట్రాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను విశ్లేష ించి నివేదికను రూపొందించారు. రిపోర్ట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 0.66 స్కోరు లభించింది. 0.68 స్కోరుతో గోవా తొలి స్థానంలో నిలవగా సిక్కిం 0.63, కేరళ 0.60, తమిళనాడు, తెలంగాణ 0.57 స్కోర్లతో తర్వాతి స్థానాల్లో



ఉన్నాయి.ఐదు కీలక అంశాలు పరిగణనలోకి : ఈ సూచీ ఆధారంగా ఏపీని ఫ్రంట్ రన్నర్ రాష్ట్రంగా సీఎన్ఇఎస్ గుర్తించింది. రాష్ట్రాల అభివృద్ధిని అంచనా వేయడంలో ఈ సూచీ ఐదు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక-ఆర్థిక భద్రత, న్యాయ సేవల ఆధారంగా రాష్ట్రాల పనితీరును విశ్లేషించింది. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక-ఆర్థిక మొత్తం 23 విభాగాల్లోని 60 సూచికలను పరిశీలించి ప్రతి అంశానికి సమాన ప్రాధాన్యం ఇచ్చింది. ఈ ఐదు అంశాల్లో సామాజిక, ఆర్థిక భద్రత విభాగంలో ఆంధ్రప్రదేశ్ 0.69 స్కోరుతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో ఉన్న గోవా 0.50 స్కోరుకే పరిమితమైంది. మిగిలిన నాలుగు విభాగాల్లోనూ ఏపీ అగ్రరాష్ట్రాల జాబితాలో చోటు దక్కించుకుంది.దేశంలో 13వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ : తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 13వ స్థానంలో ఉన్నప్పటికీ ఆర్థిక స్థాయిని బట్టి అంచనా వేసిన యాక్సెస్ స్కోరు 0.51 మాత్రమే. ఐతే అంచనాలకు మించి 0.15 పాయింట్లు అధికంగా రాష్ట్రం నమోదు చేసింది.ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య ఆదాయానికి, అవకాశాల కల్పనకు మధ్య ఉన్న ఈ సానుకూల వ్యత్యాసం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏపీలోనే అత్యధికంగా నమోదైంది. కేరళ 0.07, హిమాచల్ ప్రదేశ్ 0.06 పాయింట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రజలకు అవసరమైన సేవలు, సౌకర్యాలు ఎంతమేర అందుబాటులో ఉన్నాయన్నదే ఈ సూచీ ప్రధాన ఉద్దేశం. తాగునీరు, పారిశుద్ధ్యం, గృహవసతి, స్వచ్ఛమైన ఇంధనం, వైద్య సదుపాయాలు, విద్య, ఉపాధి, బ్యాంకింగ్, బీమా, పింఛన్లు, న్యాయ సేవల లభ్యతను ఇందులో పరిశీలించారు.

స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం: ఏపీ బీజేపీ చీఫ్

అమరావతి, నవంబర్15:
స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యమని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. గతంలో సాధించిన విజయా లను పునరావృతం చేసేలా ఈ ఎన్నికలకు నమాయత్తమవుతున్నామని తెలిపారు. ఆదివారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. 2024 అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్ని కల్లో కూటమికి ప్రజలు మద్దతు ఇచ్చారని అన్నారు. ఈ మద్దతు ఈసారి కూడా కొనసాగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సానుకూల స్పందన తోపాటు విశ్వాసం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పీవీఎన్ మాధవ్ చెప్పారు. అన్ని ప్రాంతాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతల సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక, సీట్ల



పంపకాలపై చర్చలు జరిపామని వివరించారు. పంచాయతీ ఎన్నికల మొదటి విడతకు కూడా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు అంశాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తూ డబుల్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.

అనకాపల్లి జిల్లాలో ముగ్గురి యువకుల మృతి హోం మంత్రి అనిత విచారం

అనకాపల్లి జిల్లా , నవంబరు 15 :
అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లులోని వరాహ నదిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతై, మృతి చెందిన విషయం తెలిసిందే. (ఆదివారం) ఉదయం యువకుల మృతదేహాలు లభ్యమయ్యా యి. యువకుల మృతిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. శనివారం ఈతకు వెళ్లి వరాహ నదిలో యువకులు గల్లంతై, చనిపోయారని తెలిపారు. నిన్న సాయంత్రం నుంచి పోలీసులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు కొనసాగాయని చెప్పుకొ చ్చారు. యువకులు మృతిచెందడం అత్యంత బాధాకరమని అన్నారు.



మృతుల కుటుంబాలకు హోం మంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాగా, యువకుల మృతి పట్ల బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ వారి బంధువులు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. వారి నిరసనతో పెనుగల్లు జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

గ్రామస్థాయిలోనూ కూటమి బలపరిచే అభ్యర్థులనే గెలిపించాలి

అమరావతి, :గ్రామస్థాయి ఎన్నికలను నాయకులు తేలిగ్గా తీసుకోవద్దని పార్టీ నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంచాయ తీలతో పాటు 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై టీడీపీ ముఖ్యనేతలతో శనివారం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో నేతల్ని తీర్చిదిద్దేందుకు ఈ ఎన్నికలు మంచి అవకాశమని సీఎం అన్నారు. కేంద్రం, రాష్ట్రం, పురపాలికలు, జిల్లా పరిషత్తుల్లో ఎన్డీయేనే ఉందని అన్నారు. పట్టణ, పరిషత్ ఎన్నికల్లో కూటమికి చారిత్రక విజయాన్ని ఇచ్చినట్లే, కూటమి బలపరిచే అభ్యర్థులనే సర్పంచులుగా గెలిపించాలని సీఎం చంద్రబాబు కోరారు. గ్రామస్థాయిలోనూ కూటమి బలపరిచే అభ్యర్థులు గెలవాలన్నారు. అప్పుడే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగుతాయని చంద్రబాబు స్పష్టం చేశారు. నాలుగు నగరపాలక సంస్థలు, 19 పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు జరిగే ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు తిరుగులేని విజయం సాధించాలని దిశానిర్దేశం చేశారు.పుర, పరిషత్తు ఎన్నికల్లో కూటమికి ప్రజలు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. 94 మున్సిపాలిటీలు, 3235 వార్డులు, 575 జడ్పీటీసీలు, 7,500కు పైగా ఎంపీటీసీ స్థానాల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయభేరి మోగించారన్నారు. ఈవీఎం, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ ఇలా ఏ విధానమైనా కూటమిదే హవా అని చంద్రబాబు స్పష్టం చేశారు. "గతం కంటే 25 శాతం ఓటు



బ్యాంకు పెరిగింది. ఉద్యోగులంతా కూటమి ప్రభుత్వం వైపే నిలబడ్డారు. సుమారు 7 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేశాం. అనకాపల్లి, మార్కాపురం జిల్లాల్లో 100 శాతం స్ట్రైక్‌రేట్ సాధించాం" అని చంద్రబాబు తెలిపారు. వైఎస్సార్సీపీ చేసిన తప్పుడు ప్రచారాల్ని ప్రజలు నమ్మలేదన్నారు.గొడవలకు పోవద్దని సూచన: త్వరలో జరిగే 23 పట్టణ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు తిరుగులేని విజయం సాధించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో విద్యావంతులు, యువతకు అవకాశంమిచ్చామని గుర్తుచేశారు. ప్రజల మనోభావాల ప్రకారం పని చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో చెడ్డ పేరు తెచ్చుకోవద్దని సూచించారు. గొడవలకు పోవొద్దన్న చంద్రబాబు కొందరు హింసనే నమ్ముకుంటారని, కూటమి మాత్రం ప్రజాస్వామ్యాన్ని నమ్ముతుందని అన్నారు. అధికారాన్ని మంచి చేయడానికి, ప్రజలకు దగ్గర కావడానికి ఉపయోగించుకోవాలని నిర్దేశించారు.ప్రజల మనోభావాలకు తగ్గట్లు పనిచేస్తే: తమ మనోభావాలకు తగ్గట్టు పనిచేసే నాయకులతో ప్రజలు ఉంటారని చంద్రబాబు తెలిపారు. మంచి చేయడానికి, ప్రజలకు దగ్గరవడానికి అధికారాన్ని ఉపయోగించాలని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో గెలిచినవారు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. రాబోయే 30 ఏళ్లకు ఉపయోగపడేలా నాయకత్వాన్ని నిర్మించుకుందాం అని చంద్రబాబు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

'తుపాన్లతో 4.61 లక్షల హెక్టార్లలో పంట నష్టం' - వివరాలు వెంటనే నమోదు చేయాలి

అమరావతి:అర్నబ్, మురసు తుపాన్ల వల్ల దెబ్బతిన్న పంట నష్టాల నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెండు తుపాన్ల ప్రభావంతో రాష్ట్రంలో మొత్తం 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.అర్నబ్ తుపానుతో భారీ నష్టం : అర్నబ్ తుపానుతో 3,27,843 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. 5,23,136 మంది రైతులపై ప్రభావం పడింది. ఈ తుపాను వల్ల వ్యవసాయ పంటలకు ఏకంగా రూ.2,392.84 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. మురసు తుపానుతో 1,33,351 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 1,86,269



మంది రైతులపై ప్రభావం పడింది. 29,960 హెక్టార్లలో నష్టం : రెండు తుపాన్లతో కలిపి 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అర్నబ్ తుపాను ఉద్యాన పంటల నష్టాల ఎన్యుమరేషన్ 99.24 శాతం పూర్తయింది. కానీ, మురసు తుపాను నష్టాల నమోదు మాత్రం 32.77 శాతమే పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.మురసు నష్టాల నమోదును వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేసి, నష్టపో యిన ప్రతి రైతును గుర్తించాలని సూచిం చారు. నష్టాల నమోదు పూర్తయిన వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటా మని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

స్థానిక ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేకనే మాపై జగన్ అండ్ కో అసత్య ఆరోపణలు

నంద్యాల జిల్లా , నవంబరు 15 :



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి (తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేక కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కో ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం సృష్టి ంచడాన్ని ఇప్పటికైనా మానుకోవాలని మంత్రి హితవు పలికారు. వైసీపీ నుంచి పోటీ చేసేం దుకు కనీసం అభ్యర్థులు కూడా ముందుకు రాని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు.స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం..పంచాయతీ ఎన్నికలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను మంత్రి తీవ్రంగా ఖండించారు. (ఆదివారం) నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్లలో మండల ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులతో పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేడర్‌కు స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల కార్యాచరణపై నాయకులకు మార్గనిర్దేశం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులదే విజయం..మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో సాధించిన అఖండ విజయాన్ని పంచాయతీ ఎన్నికల్లోనూ పునరావృతం చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులదే విజయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

పాక్ ఆటగాళ్ల ముందే భారత కుర్రాళ్ల అగ్రెసివ్ సెలబ్రేషన్స్.. మైదానంలో రచ్చ





చేతిలో ఒక్క వికెట్ .. చివరి బంతికి మూడు పరుగులు కావాలి.. ప్రత్యర్థి పాకిస్థాన్.. ఇలాంటి ఉత్కంఠభరిత పరిస్థితుల్లోనూ భారత యువ ఆటగాడు మోహిత్ ఉల్వా ఏమాత్రం ఒత్తిడికి గురికాలేదు. చివరి బంతిని బౌండరీకి తరలించి భారత్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన భారత జట్టు సంబరాలు మిన్నంటాయి. భారత్ అండర్-19 జట్టు పాకిస్థాన్‌పై అద్భుత విజయంతో ఆసియా కప్‌ను అందుకుంది. ఒమన్‌లోని అల్ అమరత్ మైదానంలో శనివారం జరిగిన ఫైనల్ పోరులో చివరి బంతి వరకు ఉత్కంఠ కొనసాగింది. 338 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఒక దశలో ఓటమి అంచుకు చేరింది. 252 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోవడంతో పాకిస్థాన్ విజయం దాదాపు ఖాయమని అనిపించింది. కానీ చివరి వరకు పోరాడిన భారత కుర్రాళ్లు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. చివరి బంతికి మూడు పరుగులు కావాల్సిన సమయంలో మోహిత్ ఉల్వా బౌండరీ బాది భారత్‌కు ఒక్క వికెట్ తేడాతో విజయాన్ని అందించాడు. దీంతో భారత్ తొమ్మిదోసారి అండర్-19 ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది.ఓటమి అంచు నుంచి గెలుపు వైపుభారత్ ఇన్నింగ్స్‌లో ఆర్యవీర్ సెహ్వాగ్ 58 పరుగులు, కెప్టెన్ లక్ష్య రైచందాని 80 పరుగులతో జట్టుకు మంచి ఆరంభం ఇచ్చారు. అయితే మధ్య ఓవర్లలో వరుసగా వికెట్లు పడటంతో భారత్ కష్టాల్లో పడింది. ఈ సమయంలో మనాల్ చౌహాన్, మోహిత్ ఉల్వా జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి పరుగుల వేగాన్ని పెంచారు. తొమ్మిదో వికెట్‌కు కీలక భాగస్వామ్యంతో భారత శిబిరంలో ఆశలు రేపారు. మనాల్ 47 పరుగులు చేసి ఔటయ్యే సమయానికి భారత్ ఇంకా విజయానికి 29 పరుగుల దూరంలో ఉంది. చేతిలో ఒక్క వికెట్ మాత్రమే ఉండటంతో పాకిస్థాన్ ఆటగాళ్లు విజయంపై ధీమాగా కనిపించారు.మనాల్ ఔటైనా మోహిత్ మాత్రం ఒత్తిడికి గురికాలేదు. మరోవైపు చివరి బ్యాటర్ సి. వెంకట కూడా అతడికి అండగా నిలిచాడు. మోహిత్ వరుసగా బౌండరీలు బాదుతూ భారత్‌ను విజయానికి చేరువ చేశాడు. చివరి ఓవర్‌లో భారత్‌కు ఎనిమిది పరుగులు అవసరమయ్యాయి. పాకిస్థాన్ కెప్టెన్ అహ్మద్ హుస్సేన్ చేతికి బంతి ఇచ్చాడు. అది బౌండరీ దాటడంతో భారత ఆటగాళ్ల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మోహిత్ 26 బంతుల్లో 49 పరుగులతో అజేయంగా నిలిచాడు. వెంకట 11 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు.

ఉద్యోగం పోయిందా? నో టెన్షన్.. ఎప్పటికీ డిమాండ్ ఉండే 8 వ్యాపారాలు



ఒకప్పుడు ఉద్యోగం అంటే జీవితం స్థిరపడిపోయినట్లే. కానీ నేటి ఆర్థిక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ప్రభావం ఉద్యోగాలపై పడుతోంది, ద్రవ్యోల్బణం పెరుగుతున్నా జీతాలు మాత్రం పెరగడం లేదు. ఇలాంటి తరుణంలో కేవలం ఒకే ఒక ఆదాయ వనరుపై ఆధారపడటం అత్యంత ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. రేపు ఏం జరుగుతుందో మనం నియంత్రించలేకపోవచ్చు. కానీ ఎలాంటి పరిస్థితులు వచ్చినా డిమాండ్ ఉండే పనులను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం.ప్రపంచం మారుతున్నా, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా కొన్ని మౌలిక అవసరాలు మాత్రం ఎప్పటికీ మారవు. ఆహారం, దుస్తులు, ఆరోగ్యం, విద్య వంటివి ఏ ూ× వచ్చినా, ఆర్థిక సంక్షోభం వచ్చినా, లాక్‌డౌన్‌లు వచ్చినా ప్రజలకు తప్పనిసరి. సరిగ్గా ఇలాంటి అవసరాల చుట్టూనే సక్సెస్ అయ్యే వ్యాపారాలను నిర్మించుకోవాలి. అయితే చాలా మంది వ్యాపారాన్ని కూడా ఒక ఉద్యోగం లాగే భావిస్తుంటారు. దీన్ని నివారించడానికి ట్రిప్ టెస్ట్ అనే ఒక పరీక్షను పరిగణనలోకి తీసుకోవాలి.ట్రిప్ టెస్ట్ అంటే ఏమిటి?మీకు ఒక వ్యాపారం ఉందనుకుందాం. మీరు రెండు వారాల పాటు పని చేయకుండా వెకేషన్‌కు వెళ్లారు. మీ ఫోన్, ల్యాప్‌టాప్ స్విచ్ఛాఫ్ చేసి, ఎవరికీ తెలియకుండా విశ్రాంతి తీసుకున్నారు. రెండు వారాల తర్వాత తిరిగి వచ్చి మీ బ్యాంక్ ఖాతాను తనిఖీ చేసినప్పుడు, మీకు డబ్బు వచ్చి ఉంటే అది నిజమైన వ్యాపారం. ఒకవేళ రాకపోతే, అది కేవలం మీరు స్వయంగా సృష్టించుకున్న ఒక ఉద్యోగం మాత్రమే. ఒక మొబైల్ రిపేర్ మెకానిక్ లేదా ట్యూషన్ టీచర్ రెండు వారాలు పని చేయకపోతే వారి ఆదాయం ఆగిపోతుంది. అంటే వారు ఒక సిస్టమ్‌ను నిర్మించకుండా, తమకు తామే ఒక ఉద్యోగాన్ని సృష్టించుకున్నారు. నిజమైన వ్యాపారం అంటే మీరు ఉన్నా లేకపోయినా ఒక పక్కా సిస్టమ్ పనిచేస్తూ, మీకు నిరంతరం ఆదాయాన్ని అందిస్తూ ఉండాలి. ఈ టెస్ట్‌ను పాస్ చేసే 8 వ్యాపార ఆలోచనలను ఇప్పుడు చూద్దాం.సాధారణ టిఫిన్ సర్వీస్ లా కాకుండా, క్లౌడ్ కిచెన్‌లు సిస్టమ్ ఆధారితమైనవి. మీరు వంట చేయరు, మీ చెఫ్ చేస్తారు. డెలివరీ భాగస్వాములు ఆహారాన్ని వినియోగదారులకు చేరవేస్తారు. ఒకే కిచెన్ సెటప్‌తో స్విగ్గీ, జొమాటో వంటి ప్లాట్‌ఫామ్‌లలో బహుళ బ్రాండ్‌లను నడపవచ్చు (ఉదాహరణకు, బిర్యానీ, మోమోస్, సలాడ్‌లు). మూడు నుండి ఐదు లక్షల పెట్టుబడితో చిన్న కిచెన్, ఇద్దరు చెఫ్‌లు, ప్యాకేజింగ్ సామగ్రితో దీన్ని ప్రారంభించవచ్చు. రెబెల్ ఫుడ్స్ (ఫాసోస్, బెహ్రూజ్ బిర్యానీ) వంటి కంపెనీలు ఈ మోడల్‌తో వేల కోట్ల విలువైన సంస్థలుగా ఎదిగాయి.ప్రతి ఇల్లు, ఆఫీస్, షాప్, హాస్పిటల్స్‌లో ఏసీలు సర్వసాధారణం. ఏసీల అమ్మకాలు పెరుగుతున్న కొద్దీ వాటి నిర్వహణ, సర్వీసింగ్ అవసరం కూడా పెరుగుతుంది. ఒక ఏసీకి సంవత్సరానికి కనీసం రెండుసార్లు సర్వీసింగ్ అవసరం. కేవలం రిపేర్లు కాకుండా, యాన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులు (ూవీజ) తీసుకోవడం ద్వారా నిరంతర ఆదాయాన్ని పొందవచ్చు. ఒక 200 మంది ూవీజ కస్టమర్ల నుండి సంవత్సరానికి సుమారు రూ.8 లక్షలు సంపాదించవచ్చు. చిన్న షాప్, ఇద్దరు ముగ్గురు టెక్నీషియన్లు, బేసిక్ టూల్ కిట్‌తో దీన్ని ప్రారంభించవచ్చు.

కోహ్లీతో మాట్లాడిన తర్వాతే రిటైర్మెంట్ నిర్ణయం.. కేన్ మామా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



అంతర్జాతీయ క్రికెట్‌లో తమదైన ముద్ర వేసిన ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ కేన్ విలియమ్సన్ . మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినప్పటికీ వ్యక్తిగతంగా వీరిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. తాజాగా తన అంతర్జాతీయ క్రికెట్ రిటైర్మెంట్ నిర్ణయం వెనుక కోహ్లీతో జరిగిన సంభాషణ కీలకంగా మారిందని న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ వెల్లడించాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకునే ముందు కోహ్లీతో మాట్లాడినట్లు తెలిపాడు.

రిటైర్మెంట్‌కు ముందు కోహ్లీతో ప్రత్యేక సంభాషణ..!

'బిట్వీన్ ది టూ బీర్స్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన విలియమ్సన్.. తనకు నమ్మకమైన వ్యక్తులతో రిటైర్మెంట్ గురించి చర్చించినట్లు చెప్పాడు. ఈ క్రమంలో ప్రకటన చేయడానికి ఒక రోజు ముందు విరాట్ కోహ్లీతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించాడు.కోహ్లీతో జరిగిన సంభాషణ తనకు అద్దంలో చూసుకున్న అనుభూతిని కలిగించిందని పేర్కొన్నాడు. ఇన్నేళ్ల క్రికెట్ ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలు, వ్యక్తిగత భావాలు, కెప్టెన్సీ బాధ్యతల గురించి ఇద్దరూ చర్చించుకున్నట్లు వివరించాడు. ఆ సంభాషణ తర్వాత తన భార్య హోటల్ గదిలోకి వచ్చినప్పుడు.. ఇక రిటైర్మెంట్ ప్రకటించాల్సిన సమయం వచ్చిందని చెప్పినట్లు విలియమ్సన్ గుర్తుచేసుకున్నాడు.

మా ఇద్దరి జీవిత పయాణం ఒకేలా సాగింది..!

విరాట్ కోహ్లీతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేన్ తెలిపాడు. ఇద్దరూ దాదాపు ఒకే కాలంలో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదిగారని, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టారని చెప్పాడు. అంతేకాకుండా ఇద్దరికీ ఒకే సమయంలో పిల్లలు కలగడం వంటి వ్యక్తిగత అనుభవాలు కూడా ఉన్నాయని వెల్లడించాడు.తన జట్టులోని ఆటగాళ్లతోనూ కొన్ని విషయాలు పంచుకోవచ్చని, కానీ తనలాంటి పరిస్థితులను ఇన్నేళ్లపాటు అనుభవించిన వ్యక్తితో మాట్లాడటం ప్రత్యేకమని పేర్కొన్నాడు. కోహ్లీతో ఎలాంటి సంకోచం లేకుండా తన మనసులోని భావాలను పంచుకోగలిగానని వివరించాడు.10 వేల టెస్ట్ పరుగుల లక్ష్యం కోసం ఆడలేదు..!తన టెస్ట్ కెరీర్‌లో 10 వేల పరుగుల మైలురాయిని అందుకోవాలనే వ్యక్తిగత లక్ష్యం ఎప్పుడూ లేదని విలియమ్సన్ స్పష్టం చేశాడు. ఆ సంఖ్య కోసం క్రికెట్ ఆడలేదని తెలిపాడు. తన దృష్టిలో విజయవంతమైన కెరీర్ అంటే కేవలం పరుగులు, సెంచరీలు, బ్యాటింగ్ సగటులు మాత్రమే కాదని అభిప్రాయపడ్డాడు.ఒక దశలో ఆటపై ఉన్న సహజమైన ఆసక్తి తగ్గి, ఇతరుల కోసం లేదా రికార్డుల కోసం ఆడుతున్నామనే భావన కలిగితే ఆ విషయాన్ని గుర్తించాలని కోహ్లీతో జరిగిన చర్చ తనకు స్పష్టం చేసిందని తెలిపాడు.కోహ్లీ కంటే ఎక్కువ టెస్ట్ పరుగులు చేసిన విలియమ్సన్..!కేన్ విలియమ్సన్ తన టెస్ట్ కెరీర్‌లో 9,515 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ 9,230 పరుగులు చేశాడు. ఇక వన్డేల్లో విలియమ్సన్ ఖాతాలో 7,256 పరుగులు ఉన్నాయి. టీ20ల్లో 2,775 పరుగులు సాధించాడు.ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాల మధ్య ఉన్న స్నేహం, ఒకరి అనుభవాలు మరొకరికి ఎలా ఉపయోగపడ్డాయో విలియమ్సన్ వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి.

మీ బ్యాంక్ అకౌంట్‌పై లీన్ మార్క్ పడిందా..? సింపుల్‌గా ఇలా చేస్తే సమస్య తొలగిపోయినట్లే..

నేటి డిజిటల్ యుగంలో నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ ద్వారా ఎక్కువగా నగదు లావాదేవీలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్ వల్ల ట్రాన్సాక్షన్లు ఎక్కువగా జరుగుతున్న తరుణంలో బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అవ్వడం లేదా లీన్ మార్క్ పడటం అనేది ఇటీవల కాలంలో మరింత ఎక్కువైంది. సైబర్ క్రైమ్‌కు పాల్పడేవారు, అనుమానాస్పద లావాదేవీలు, మ్యూల్ ఖాతాలు నిర్వహించేవారి అకౌంట్లే కాకుండా అపరిచితులతో జరిపిన లావాదేవీల కారణంగా అమాయకుల ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతున్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్స్ నిర్వహించేవారు, ఆ యాప్స్‌లలో లావాదేవీలు జరిపేవారి అకౌంట్లు కూడా ఇటీవల కాలంలో ఎక్కువగా ఫ్రీజ్ అవుతున్నాయి. ఈ సమస్యల వల్ల తమ ఖాతాల్లోని సొమ్ము నిలిచిపోవడం వల్ల అమాయక ప్రజలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. లీన్ మార్క్, మనీ ఫ్రీజ్ అంటే ఏమిటి? మళ్లీ డబ్బులు ఎలా పొందాలనేది చూద్దాం.లీన్ మార్క్ అంటే ఏంటి..?లీన్ మార్క్ అనేది ఒక బ్యాంక్ ఖాతాపై విధించే తాత్కాలిక నిషేధంగా చెప్పవచ్చు. ఈ మార్క్ పడితే మీ అకౌంట్లోని డబ్బును ఉపసంహరించుకోవడానికి లేదా బదిలీ చేయడానికి అనుమతి ఉండదు. చట్టపరమైన ఉత్తర్వులు, సైబర్ క్రైమ్ ఫిర్యాదులు, అనుమానాస్పద లావాదేవీల వల్ల ఇది జరుగుతుంది. మనీ ఫ్రీజ్ అంటే ఖాతా మొత్తం పూర్తిగా స్తంభింపజేయడం. దీనివల్ల మీకు అన్ని లావాదేవీలు నిలిచిపోతాయి. ఫ్రీజ్ అయిన బ్యాంక్ అకౌంట్‌ను మీరు అసలు ఎక్కడా ఉపయోగించలేరు. అనధికారిక యాప్‌ల ద్వారా లావాదేవీలు జరపడం, అపరిచితుల వ్యక్తులతో లావాదేవీలు నిర్వహించడం, తెలియకుండానే సైబర్ నేరగాళ్ల డబ్బును తమ ఖాతాల ద్వారా బదిలీ చేయడం, మోసపూరిత ఆఫర్లు బారిన పడి డబ్బులు పంపడం వల్ల మీ అకౌంట్ పూర్తిగా ఫ్రీజ్ అయ్యే అవకాశాలుంటాయి. ఒక సైబర్ క్రైమ్ కేసులో అనేక ఖాతాలు అనుమానిత జాబితాలోకి వస్తాయి. దీంతో మీకు సంబంధం లేపోయినా అకౌంట్లు ఫ్రీజ్ అయ్యే అవకాశాలుంటాయి



ఎలాంటి చర్యలు తీసుకోవాలిఒకసారి బ్యాంక్ ఖాతాపై లీన్ మార్క్ లేదా అది ఫ్రీజ్ అయినా పరిష్కరించుకోవడం చాలా కష్టంతో కూడుకున్న పనిగా చెప్పవచ్చు. బాధితులు బ్యాంకు అధికారులను సంప్రదించినప్పుడు సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించమని సూచిస్తున్నారు. సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించినప్పుడు "మీరు ఏదో క్రైమ్ చేసి ఉంటారు" అని అంటున్నారు. బ్యాంకులు, సైబర్ క్రైమ్ అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేయడంతో అకౌంట్లలో డబ్బులు నిలిచిపోయినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ జాగ్రత్తలు తీసుకోండి..ం లేదా వారికి డబ్బు పంపడం చేయవద్దు

-ఎవరైనా అత్యవసరమని డబ్బు అడిగినా వారికి నగదు రూపంలో సహాయం చేయండి-పెద్ద మొత్తంలో డబ్బు లావాదేవీలు జరపాల్సి వచ్చినప్పుడు బ్యాంకులోకి వెళ్లి డిపాజిట్ చేయడం లేదా విత్‌డ్రా చేయడం వంటివి చేయండ-అనధికారిక లేదా అనుమానాస్పద మొబైల్ అప్లికేషన్లను ఉపయోగించి ఆర్థిక లావాదేవీలు జరపడం మానుకోండి
-సైబర్ క్రైమ్ మోసాల గురించి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి

నరాలు తెగే ఉత్కంఠ.. చివరి బాల్‌కు ఫోర్..

క్రికెట్ అభిమానులకు అసలైన మజాను పంచుతూ, నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన అండర్-19 వన్డే ఆసియా కప్ ఫైనల్‌లో భారత కుర్రాళ్లు అద్భుతం చేశారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన తుది పోరులో



టీమిండియా ఒక్క వికెట్ తేడాతో సంచలన విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది. ఓటమి అంచుల దాకా వెళ్లి, ఆఖరి బంతికి ఫోర్ బాదడం ద్వారా భారత్ సాధించిన ఈ చారిత్రాత్మక గెలుపు ఇప్పుడు క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. ఫైనల్ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ భారీ స్కోరు సాధించి, భారత్ ముందు 338 పరుగుల కొండంత లక్ష్యాన్ని ఉంచింది. ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో ఇంత పెద్ద టార్గెట్‌ను ఛేదించడం అంటే సాధారణ విషయం కాదు. మ్యాచ్ చివరి ఓవర్ వరకు హోరాహోరీగా సాగింది. సరిగ్గా 50వ ఓవర్ చివరి బంతికి భారత్ విజయానికి 3 పరుగులు అవసరమయ్యాయి. చేతిలో ఉన్నది ఒకే ఒక్క వికెట్.. స్టేడియంలో అంతా నిశ్శబ్దం..హీరోగా నిలిచిన మోహిత్‌ఆ ఒత్తిడి సమయంలో క్రీజులో ఉన్న భారత బ్యాటర్ మోహిత్ అద్భుతమైన తెగువ చూపించాడు. కేవలం 26 బంతుల్లోనే 49 పరుగులతో (నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడిన మోహిత్, ఆఖరి బంతిని బౌండరీకి తరలించాడు. బంతి బౌండరీ లైన్ దాటగానే భారత శిబిరంలో సంబరాలు అంబరాన్నంటాయి. అప్పటివరకు గెలుపు తమదేనని భావించిన పాకిస్థాన్ ఆటగాళ్లు ఒక్కసారిగా షాక్‌కు గురై నిరాశలో మునిగిపోయారు.దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

మోత మోగిస్తున్న చికెన్, కోడిగుడ్ల ధరలు..



నాన్ వెజ్ ప్రియులకు పిడుగులాంటి వార్త. చికెన్, కోడిగుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల దసరా, దీపావళి లాంటి వరుస పండుగల క్రమంలో డిమాండ్ వల్ల ధరలు పెరగ్గా.. ఇప్పటికీ అదే న్?యిలో కొనసాగుతున్నాయి. అయితే ఎల్‌నినో ప్రభావం వల్ల మేత కొరత, మేత ధరలు పెరగడం వల్ల రాబోయే రోజుల్లో కోడిగుడ్లు, చికెన్ ధరలు భారీగా పెరగనున్నట్లు పౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. డిసెంబర్ నాటికి ధరలు ఏకంగా 25 నుంచి 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నాయి. దీంతో రాబోయే రోజుల్లో నాన్‌వెజ్ ప్రియులకు ముద్ద దిగాలంటే జేబులకు చిల్లులు పడక తప్పని పరిస్థితి రానుందని తెలుస్తోంది.

ప్రస్తుత తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలివే..

-నవంబర్ 14వ తేదీన చికెన్ ధరలను పరిశీలిస్తే.. హైదరాబాద్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ ధర రూ.252 వద్ద కొనసాగుతుండగా.. డ్రస్సడ్ చికెన్ రూ.223, రిటైల్ లైవ్ బర్డ్ రూ.144, ఎక్స్ ఫారం లైవ్ బర్డ్ రూ.117కు లభిస్తున్నాయి

-తెలంగాణతో పోలిస్తే ఏపీలో చికెన్ ధరలు మరింత పెరిగాయి. విజయవాడ జోన్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ ధర రూ.266, డ్రస్సడ్ రూ.236, రిటైల్ లైవ్ బర్డ్ రూ.152, ఫారం దగ్గర లైవ్ బర్డ్ రూ.125గా కొనసాగుతోంది

కోడిగుడ్ల రేట్లు ఎలా ఉన్నాయంటే..?

హైదరాబాద్‌లో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.88 వద్ద ఉండగా.. విజయవాడ జోన్ పరిధిలో రూ.80గా కొనసాగుతున్నాయి.

ధరల పెరుగుదలకు కారణాలు..

క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలు దగ్గర పడుతుండటంతో మార్కెట్‌లో మాంసానికి డిమాండ్ విపరీతంగా పెరుగనుంది. ఎల్నినో వల్ల కోళ్లకు పెట్టే దానా ఖర్చులు విపరీతంగా పెరిగాయి. మొక్కజొన్న, నూకల ధరలు గత ఏడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపయ్యాయి. గత ఏడాది కిలో రూ.18 ఉన్న మొక్కజొన్న ధర ఇప్పుడు ఏకంగా రూ.34కి చేరుకుంది. ఇది డిసెంబర్ నాటికి రూ.40 చేరుతుందని చెబుతున్నారు. అలాగే కిలో రూ.14 నుంచి రూ.15 ఉన్న నూకల ధర ప్రస్తుతం 31 నుంచి 32 రూపాయలకు ఎగబాకింది. దీంతో పౌల్ట్రీ రైతులకు ఖర్చు పెరగడంతో ధరలు పెంచేందుకు సిద్ధమవుతున్నారు. ఖర్చులు పెరగడం వల్ల డిసెంబర్, జనవరి నాటికి పౌల్ట్రీ ఉత్పత్తి ఏకంగా 20 శాతానికిపైగా తగ్గిపోతుందని వ్యాపారులు చెబుతున్నారు. ఒకవైపు దానా ధరల మంట, మరోవైపు పడిపోయిన ఉత్పత్తి వంటివి చికెన్, కోడిగుడ్ల ధరలను పెంచనున్నాయి. దీంతో ఇది సామాన్యుడి కంచంపై పడనుంది. ఇప్పటికే కూరగాయల ధరలు, పప్పుల ధరలు ఆందోళన కలిగిస్తుండగా.. ఇప్పుడు కోడిగుడ్లు, చికెన్ ధరలు కూడా పెరిగే సామాన్యుడిపై పెను భారం పడనుంది.

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

బిగ్ బాస్ వల్ల నాకు ఏం ఉపయోగం లేదు



సినిమా అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు.. వ్యక్తిగత జీవితంలో ఒడిదొడుకులు.. ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలు.. బిగ్ బాస్ తర్వాత కెరీర్‌లో వచ్చిన మార్పులు.. ఇలా నటి ఇనయా సుల్తానా ఓ ఇంటర్వ్యూలో తన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినీ పరిశ్రమలో అవకాశాల కోసం తాను పడిన కష్టాలను వివరిస్తూనే, తన బ్రేకప్‌కు గల కారణాలను కూడా బయటపెట్టారు. అంతేకాదు, బిగ్ బాస్ షో తర్వాత తన పారితోషికం తగ్గిపోయిందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకీ ఇనయా సుల్తానా ఏయే విషయాలను పంచుకున్నారంటే.. సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు సంపాదించడం అంత సులభం కాదని ఇనయా సుల్తానా తెలిపారు. అవకాశాల కోసం పలువురిని స్వయంగా కలవాల్సి వచ్చిందని, కొన్నిసార్లు చిన్న చిన్న పాత్రలు చేయడానికి కూడా సిద్ధపడ్డానని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో మనుషులను హ్యాండిల్ చేయగల సామర్థ్యం తనకు ఉందని, మీడియా కూడా తనకు ఎంతో కొంత అండగా నిలిచిందని చెప్పారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ గత ప్రేమ వ్యవహారంపై ఇనయా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు వస్తున్న పేరు, ఫేమ్, సినిమా అవకాశాలను మాజీ ప్రియుడు తట్టుకోలేకపోయేవాడని తెలిపారు. అతడి అసూయే తమ బ్రేకప్‌కు ప్రధాన కారణమని వెల్లడించారు.తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లో గతంలో మాదిరిగా ఫొటోషూట్ చిత్రాలు కనిపించవని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న సినిమా ప్రాజెక్టుల గురించి కూడా బయటకు చెప్పడం లేదని ఇనయా వెల్లడించారు. ప్రాజెక్టుల వివరాలు ముందుగానే పంచుకుంటే దిష్టి తగులుతుందనే భయం ఉందని, అందుకే సినిమాల విషయాలను గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.తదుపరి ప్రాజెక్టుల వివరాలను వెల్లడిస్తాననే సంకేతాలిచ్చారు.

ఆ హీరో మార్కెటింగ్ ప్లాన్ అదిరిపోతుంది



ప్రస్తుత చిత్ర పరిశ్రమలోని ఆర్థిక, క్రియేటివ్ సవాళ్లపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన విశ్లేషణను ఓ ఇంటర్వ్యూలో వివరించారు. పెద్ద హీరోలు అధిక పారితోషికం తీసుకుంటూ, భారీ బడ్జెట్ చిత్రాలలోనే నటించాలనే ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులు వారి నుంచి అధిక అంచనాలను పెట్టుకోవడం దీనికి కారణం అన్నారు. ఉదాహరణకు, మన ఇండస్ట్రీ పెద్ద హీరోలు 127 అవర్స్ వంటి ప్రయోగాత్మక చిత్రం చేస్తే ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా.? అన్నది ప్రశ్నార్థకం. స్టార్‌డమ్ అంటే కేవలం నటుడి స్క్రీన్ ప్రజెన్స్ అని, కథ కంటే కాస్టింగ్ ఫ్యాక్టర్ ముఖ్యమని ఆర్జీవీ పేర్కొన్నారు.బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ అనుసరించిన వినూత్న మార్కెటింగ్ వ్యూహాన్ని వర్మ ప్రస్తావించారు. ఆమీర్ గజిని వంటి పెద్ద హిట్ తర్వాత, తారే జమీన్ పర్ వంటి చిన్న, ఆర్ట్-హౌస్ సినిమాను తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, దానిని గజిని అమ్మిన ధరలో 10వ వంతుకే అమ్మేశారు. ఈ లాజిక్ ప్రకారం, తక్కువ ధరలో అమ్మి, తక్కువ వసూళ్లు వచ్చినా సినిమా విజయం సాధించినట్లు అవుతుంది, దానివల్ల పెట్టుబడిపై రాబడి పెరుగుతుంది. ఇది భారతీయ సినీ పరిశ్రమలో చాలా మంది అనుసరించని లాజిక్ అని ఆర్జీవీ అన్నారు. భారీ బడ్జెట్ కారణంగా రాధే శ్యామ్ వంటి చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదని, బాహుబలి మాత్రం నటులు హిందీ ప్రేక్షకులకు తెలియకపోయినా, భారీ విజువల్స్ కారణంగా విజయం సాధించిందని ఆయన తెలిపారు. ఆర్జీవీ తన సొంత చిత్రాలైన శివ, సత్యలను ఉదాహరణగా చూపుతూ, తనకు ఆనందం కలిగించిన కథలనే తక్కువ బడ్జెట్‌తో, వాస్తవిక లొకేషన్లలో, పక్కా ప్లాన్ తో తీశానని వివరించారు.సినిమాకు ఏం అవసరమో దానికే ఖర్చు చేశానని, డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో చాలా మందికి ఆడియన్స్ టేస్ట్ గురించి తక్కువ అవగాహన ఉంటుందని, ఒక సినిమా ఎందుకు హిట్ అవుతుందో లేదా ఫ్లాప్ అవుతుందో అర్థం చేసుకోలేరని ఆర్జీవీ అన్నారు. అలాగే చిల్డ్రన్ ఆఫ్ హెవెన్ అనే ఇరానియన్ చిత్రాన్ని ఇండియాలో తార రం పం పేరుతో రీమేక్ చేసిన విధానాన్ని వివరిస్తూ, అసలు సినిమా వెనుక ఉన్న ఉద్దేశ్యం ("పిల్లల కోసం సినిమా తీయడం") మారిపోయి, వ్యాపార లాభాల కోసం ప్రయత్నించినప్పుడు ఎలాంటి నష్టాలు సంభవిస్తాయో ఆర్జీవీ ఉదహరించారు. హానెస్టీ అలాగే మెయిన్ పాయింట్ నుంచి డైవర్ట్ అవ్వడం వల్ల చిత్రనిర్మాతలకు నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు. విభిన్న చిత్రాలు విజయం సాధిస్తుండటాన్ని బట్టి, ప్రేక్షకులు ఏదైనా చూస్తారని

బలగం సినిమా ఆడిషన్‌కు వెళ్ళినప్పుడు దిల్ రాజు చెప్పిన మాటకు షాక్ అయ్యా.!



తెలుగు సినీ ప్రేక్షకులకు బాలనటిగా పరిచయమైన కావ్య కళ్యాణ్‌రామ్, తన అద్భుతమైన నటనతో ప్రస్తుతం కథానాయికగా దూసుకుపోతున్నారు. ఇటీవల విడుదలైన మసూద అలాగే బలగం వంటి చిత్రాలతో విజయాలను సొంతం చేసుకున్న కావ్య, తన సినీ ప్రయాణం, చిత్రాల ఎంపిక, వ్యక్తిగత విషయాల గురించి ఓ ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. చిన్నతనంలోనే సినీరంగ ప్రవేశం చేసిన కావ్య, అప్పటి టాప్ హీరోలతో కలిసి నటించి మంచి గుర్తింపు పొందారు.ఇప్పుడు కూడా క్రేజ్ ఉన్న హీరోలతో పనిచేశారని ఇంటర్వ్యూలో ప్రియదర్శి గుర్తు చేశారు. పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆమె మొదట ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్ర రావు గారిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనను గురూజీ అని పిలిచే కావ్య, రాఘవేంద్ర రావు గారు తనకు సొంత మనిషిలా భావించి సినీ రంగం గురించి జాగ్రత్తలు చెప్పారని పేర్కొన్నారు. "ఈ ఫీల్డ్ చాలా కష్టం, చిన్నప్పటిలాగా కాదు. మంచి సినిమాలు చూసి చెయ్యి. పది సినిమాలు చేయనవసరం లేదు, చేసిన ఒకటి, రెండు బాగా చెయ్యి. చదువుకున్నావు, అది వదలద్దు" అని ఆయన ఇచ్చిన సలహా తనకెంతో ముఖ్యమని కావ్య తెలిపారు.ఇప్పుడు కూడా క్రేజ్ ఉన్న హీరోలతో పనిచేశారని ఇంటర్వ్యూలో ప్రియదర్శి గుర్తు చేశారు. పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆమె మొదట ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్ర రావు గారిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనను గురూజీ అని పిలిచే కావ్య, రాఘవేంద్ర రావు గారు తనకు సొంత మనిషిలా భావించి సినీ రంగం గురించి జాగ్రత్తలు చెప్పారని పేర్కొన్నారు. "ఈ ఫీల్డ్ చాలా కష్టం, చిన్నప్పటిలాగా కాదు. మంచి సినిమాలు చూసి చెయ్యి. పది సినిమాలు చేయనవసరం లేదు, చేసిన ఒకటి, రెండు బాగా చెయ్యి. చదువుకున్నావు, అది వదలద్దు" అని ఆయన ఇచ్చిన సలహా తనకెంతో ముఖ్యమని కావ్య తెలిపారు.మసూద చిత్రాన్ని అంగీకరించడానికి గల కారణాన్ని వివరిస్తూ, కథే తనను ఆకట్టుకుందని కావ్య తెలిపారు. దిల్‌రాజ్ సమర్పణలో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రంలో, మళ్ళీ రావా మరియు ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ వంటి మంచి సినిమాలు నిర్మించిన వారిపై నమ్మకంతోనే తాను సినిమాను ఒప్పుకున్నానని చెప్పారు.

ఇది కదా ఫ్యాన్స్‌కు కావాల్సింది.. ఎన్టీఆర్-అనిల్ రావిపూడి క్రేజీ కాంబో.. నవ్వుల విందుకు రంగం సిద్ధం!



టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన కాంబినేషన్‌కు తెరలేచింది. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కలిసి ఓ సినిమా చేయబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా రాకపోవడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ ప్రేక్షకుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా ఎన్టీఆర్ ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. అనిల్ రావిపూడితో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ 'నవ్వుల విందు సిద్ధమవుతోంది' అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ ఇచ్చారు. దీంతో ఈ సినిమా పూర్తిస్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందనే హింట్ ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై నందమూరి కల్యాణ్‌రామ్ నిర్మించనున్నారు. మరోవైపు అనిల్ రావిపూడి కూడా ఈ కాంబినేషన్‌పై స్పందిస్తూ.. ఎన్టీఆర్‌తో సినిమా చేయాలనే కోరిక ఎప్పటి నుంచో ఉందని తెలిపారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుందనే అర్థం వచ్చేలా సరదాగా అంటూ పోస్ట్ చేశారు.ప్రస్తుతం తారక్ భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం పూర్తయిన తర్వాత ఎన్టీఆర్ చేయబోయే సినిమా ఏదనే విషయంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో అనిల్ రావిపూడితో సినిమా ప్రకటన రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రశాంత్ నీల్ సినిమాతో యాక్షన్ మోడ్‌లో కనిపించనున్న తారక్.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో మాత్రం తనలోని కామెడీ టైమింగ్‌ను మరోసారి చూపించే అవకాశం ఉంది. అనిల్ సినిమాల్లో కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు హీరో ఎలివేషన్స్‌కు కూడా ప్రత్యేక స్థానంచూపించే అవకాశం ఉంది. అనిల్ సినిమాల్లో కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్‌ను ఆయన ఎలా చూపించబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది.ఇదిలా ఉంటే ఇప్పటికే ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఓ భారీ పౌరాణిక నేపథ్య చిత్రం తెరకెక్కనుందనే వార్తలు వచ్చాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులకు సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఈలోపు మరో సినిమా చేయాలని ఎన్టీఆర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

ఆ సమస్య వాళ్ళ కొన్ని సంవత్సరాలు డిప్రెషన్ లోకి వెళ్లా



నటి బిందు మాధవి తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు, ముఖ్యంగా ప్రేమ విషయంలో డిప్రెషన్‌తో పోరాడిన అనుభవాలు, మరియు తెలుగు చిత్ర పరిశ్రమకు తిరిగి రావాలనే తన ఆశయాలను ఇండియాగ్లిట్జ్ తెలుగుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆమె వెల్లడించిన విషయాలు సినీ ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన బిందు మాధవి, మొదట చెన్నైకి వెళ్లి మోడలింగ్ చేశారు. ఆ తర్వాత సెగ అనే సినిమా ద్వారా ఆమె సినీ రంగ ప్రవేశం చేశారు.తెలుగులో ఆవకాయ్ బిర్యానీ చిత్రం ఆమెకు ఒక బ్రేక్ అని చెప్పవచ్చు. ఈ సినిమా తర్వాత ఆమె హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యారు, ఆమె తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో గుంటూరు, విజయవాడలో పనిచేసేవారు. బిందు మాధవి హైదరాబాద్‌లో స్థిరపడాలని భావించడంతో ఆమె తండ్రి కూడా ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వచ్చారు. అయితే, తెలుగులో ఆమె ఆశించిన స్థాయిలో సరైన పాత్రలు లభించలేదు. కేవలం పక్కన నిలబడటం, నవ్వడం, ఒక పాటలో కనిపించడం వంటి పాత్రలే వస్తూ ఉండేవని, వాటి పట్ల తనకు ఆసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. అవకాశాలు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. దీనికి గల కారణాలను వివరిస్తూ, ఆమె వ్యక్తిగత సమస్యల కారణంగా డిప్రెషన్‌తో బాధపడినట్లు తెలిపారు.అప్పుడు తనకు వచ్చిన అవకాశాలతో తాను సంతృప్తిగా లేనని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆవె తిరిగి చెన్నైకి వెళ్లి అక్కడ ఆడిషన్స్ ఇచ్చి తమిళ చిత్రాలలో అవకాశాలు సంపాదించారు. తమిళంలో తనకు లభించిన పాత్రలతో ఆమె సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. అయితే, తమిళంలో కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే ఆమె సుమారు మూడు నుండి నాలుగు సంవత్సరాలు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. దీనికి గల కారణాలను వివరిస్తూ, ఆమె వ్యక్తిగత సమస్యల కారణంగా డిప్రెషన్‌తో బాధపడినట్లు తెలిపారు.

ఈ వారం థియేటర్లలో 10 కొత్త సినిమాలు



దీపావళి కానుకగా రిలీజైన రామాయణ, సీన్ సినిమాలు సూపర్ హిట్ టాక్ తో రన్ అవుతున్నాయి. అయితే ఈ వారం కూడా భారీగా సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఇట్లు అర్జున, గోట్(+.ా:ూా.ం), భోగి, మాయ లేడీ, డార్క్ చాక్లెట్, దొంగ నా కొడుకు, చంద్రయాన్, జింగో పెన్, అ, టాల్కమ్ పౌడర్.. ఇలా దాదాపు 10 కు పైగా సినిమాలు వెండితెరపై సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీలోనూ పెద్ద ఎత్తున సినిమాలు స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. దసరాకు థియేటర్లలో రిలీజైన సినిమాలన్నీ ఈ వారంలోనే ఓటీటీలోకి వచ్చే అవకాశముంది. జైలర్ 2, రణబాలి స్ట్రీమింగ్ డేట్స్ సినిమాల స్ట్రీమింగ్ డేట్స్ ఖరారు కాగా క్రేజీ కల్యాణం కూడా ఈ వీకెండ్ లోనే స్ట్రీమింగ్ కు వచ్చే ఛాన్స్ ఉంది. వీటితో పాటు దాయిరా, వైబ్, పరివారిక్ మనురంజన్ లాంటి డబ్బింగ్ చిత్రాలు.. పుష్పక విమానం అనే తెలుగు సిరీస్ ఉన్నంతలో చూడాలనే ఆసక్తి కలిగిస్తున్నాయి. మరి ఈ వారంలో ఏయే సినిమా ఏయే ఓటీటీలో వస్తుందో తెలుసుకుందాం రండి.నెట్‌ఫ్లిక్స్‌ద గుడ్ లాయర్ (ఫ్రెంచ్ సినిమా) -- నవంబర్ 09ద బాడీ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) -- నవంబర్ 11నెవర్ సరండర్ (ఇండోనేసియన్ సినిమా) -- నవంబర్ 12మిరాకిల్స్ ఆఫ్ ఈఆర్ (కొరియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 12దాయిరా (హిందీ మూవీ) -- నవంబర్ 13రణబాలి (తెలుగు సినిమా) -- నవంబర్ 13హార్ట్ ల్యాండ్ (కెనడియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 13కంక్ ఆన్ సినిమా (ఇంగ్లిష్ మాక్యుమెంటరీ) -- నవంబర్ 15అమెజాన్ ప్రైమ్ వీడియోజైలర్ 2 (తెలుగు డబ్బింగ్ సినిమా) -- నవంబర్ 12వైబ్ (హిందీ చిత్రం) -- నవంబర్ 13జియో హాట్‌స్టార్పుష్పకవిమానం (తెలుగు వెబ్ సిరీస్) -- నవంబర్ 12స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్: ఆఫ్టర్ డార్క్ (హిందీ వెబ్ సిరీస్) -- నవంబర్ 13జీ5బ్లైండ్ గేమ్ (హిందీ సినిమా) -- నవంబర్ 11
బాంద్రా (తెలుగు డబ్బింగ్ మూవీ) -- నవంబర్ 13అఫ్రాతఫ్రీ (మరాఠీ చిత్రం) -- నవంబర్ 13మిర్గయ 1.5 (బెంగాలీ) -- నవంబర్ 13